



మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శనివారం 18 మార్చి 2023



సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రకు..

జన నీరాజనాలు..

వరంగల్, హన్మకొండలో సీపీఐ(ఎం) ప్రారంభ బహిరంగ సభ సక్సెస్



మాట్లాడుతున్న సీతారాం ఏచూరి



భారీ బహిరంగ సభలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి



యాత్రలో అభివాదం చేస్తున్న సీపీఐ(ఎం) నేతలు



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న తమ్మినేని వీరభద్రం



సీపీఐ(ఎం) శ్రేణుల భారీ ప్రదర్శన



పెద్ద ఎత్తున్న ర్యాలీ తీస్తున్న ప్రజలు, కార్యకర్తలు, శ్రేణులు



సభాస్థలి వద్ద కిక్కిరిసిన జనం



సభలో సీపీఐ(ఎం) జెండాతో చిన్నారి



సభా వేదికపై అభివాదం చేస్తున్న సీపీఐ(ఎం) నేతలు





సభకు బైక్‌పై వచ్చిన దంపతులు

నవతెలంగాణ -మట్టేవాడ/హన్మకొండ/వరంగల్

సీపీఐ(ఎం) జెండాలతో ఓరుగల్లు నగరం ఎరుపుమయమైంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సభవైపు సాగిన జన సమూహాన్ని చూసి వరుణుడే శాంతించి జన చైతన్య బహిరంగ సభకు అంతరాయం కలిగించకుండా ఆశీర్వదించినట్లు వెనుతిరిగాడు. కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సీపీఐ(ఎం) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన జన చైతన్య యాత్ర ప్రారంభ సభ ఓరుగల్లు నగరంలో విజయవంతమైంది. ఆజంజాహీ మిల్లు గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన జన చైతన్య యాత్ర ప్రారంభ బహిరంగ సభకు పేదలు ఎర్రజెండాలు చేత పట్టుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నలువైపులా ఉన్న ప్రధాన కూడళ్ల నుండి కధనరంగానికి కదిలిన సైనికుల్ల ఆటపాటలతో, డప్పు చప్పులతో, కోలాటాలు ఆడుతూ పెద్ద పెద్ద నినాదాలతో హోరెత్తిస్తూ సభా ప్రాంగణాన్ని ముంచెత్తారు. అనంతరం సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం.. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల నిర్ణయాలను వివరించగా శ్రద్ధగా ఆలకించారు. సీపీఐ(ఎం) రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ ఆధ్వర్యంలో ఆర్టీఏ జంక్షన్ నుండి సభాస్థలి ప్రాంగణం ఆజంజాహి మిల్లు వరకు ఎర్రటి చీరలు, ఎర్రని అంగీలతో రోడ్లను ఎరుపు మయం చేస్తూ భారీ ప్రదర్శన ర్యాలీగా బయలుదేరారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ మీదుగా అండర్ బ్రిడ్జి ప్రాంతం, పోస్ట్ ఆఫీస్, వరంగల్ రైల్వే స్టేషన్ వెంకట్రామ జంక్షన్ మీదుగా మిల్క్ గ్రౌండ్‌కు వేలాదిగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జనచైతన్య యాత్ర జరిగే సభా ప్రాంగణానికి భారీ సంఖ్యలో చేరుకున్నారు. అలాగే సీపీఐ(ఎం) కరీమాబాద్ ఏరియా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో ఎర్రదండు సైనికుల సభాస్థలిక బారీగా చేరుకున్నారు. కోలాటాలు ఆడుతూ డబ్బు చప్పులతో డీజే మోతలతో ఎర్రజెండాలు చేత పట్టుకొని కవాతు నిర్వహిస్తూ కరీమాబాద్ ఉరుసు , మీదుగా ఏజే మిల్స్ గ్రౌండ్లో జన చైతన్య యాత్ర ప్రారంభ బహిరంగ సభ ప్రాంతానికి చేరుకున్నారు. జన చైతన్య యాత్ర ప్రారంభ బహిరంగ సభలో పార్టీ అగ్ర నాయకులు మాట్లాడుతుంటే ప్రజల్లో ఆనందం వెల్లి విరిసింది. సీపీఐ(ఎం) తమకు అండగా ఉంటే ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని పార్టీతో కలిసి పోరాటాలు చేసి చిరకాల స్వప్నం అయినా సొంతింటి కలను నెరవేర్చుకుంటామనే భరోసా ప్రజల్లో కనిపించింది. ఎవరిని అడిగిన పార్టీతో పాటు పోరాటాలు చేస్తామనే మాట సభ ప్రాంగణంలో ఎవరిని కలిపినా వినిపించింది.

హన్మకొండ కుడా గ్రౌండ్ ఎరుపుమయం

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలో ప్రారంభమైన జన చైతన్య యాత్ర విజయవంతమైంది. జన చైతన్య యాత్ర అనుకున్న సమయానికి ఉదయం 9గంటలకు కాజీపేట జంక్షన్ నుంచి ప్రారంభమైంది. ఉదయం వర్షం పడుతున్న జనం లెక్కచేయకుండా భారీగా తరలివచ్చారు. పది గంటల వరకే కుడా గ్రౌండ్స్ నిండిపోయింది. సభ ప్రారంభానికి ముందు సంస్కృతిక కార్యక్రమాలు ప్రజల్ని అలరించాయి. సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో ప్రారంభమైన ప్రసంగాలు దాదాపు రెండున్నర గంటల పాటు సాగాయి. సభ ప్రారంభానికి ముందు వర్షం కొద్దిగా వెలిసిన సభ జరుగుతున్నంత సేపు చిరుజల్లులు పడ్డ ప్రజలు సభ విజయవంతానికి పూర్తిగా సహకరించారు. ప్రధానంగా సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర ముఖ్య ఉద్దేశం ప్రజల్ని చైతన్య పరచడానికేనని నాయకులు తెలిపారు.

భారీగా తరలొచ్చిన ప్రజలు

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం లోని అజాంజాహి మిల్ గ్రౌండ్‌లో కొత్తపేట పైడిపల్లి ఎమ్‌హెచ్‌నగర్ జక్కలొద్దీ రంగసాయిపేట్ బెస్తం చెరువు వంటి పలు ప్రాంతాల నుండి జనం భారీగా తరలివచ్చారు. సభ వేదికపై కార్యకర్తలను ఉత్సావంతులు చేసే విధంగా పాటలు, నత్యాలు అలరించాయి. ముఖ్య నాయకుల ప్రసంగాలు కార్యకర్తల్లో ధైర్యాన్ని స్థైర్యాన్నిచ్చాయి. వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అధ్యక్షతన భారి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్, కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుకుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు జగదీష్, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్‌నాయక్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు బాబు, రత్నమాల, భూక్య సమ్మయ్య కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఏం సాగర్, బషీర్, అక్కినపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మాకు అండగా సీపీఐ(ఎం) ఉంటుంది



హనుమకొండ న్యూ శాయంపేట పరిధిలోని కోట చెరువు దగ్గర మేము గుడిసె వేసుకొని జీవిస్తున్నాం. ఇప్పటికి రెండుసార్లు పోలీసులు బలవంతంగా కాల్చేసినా సీపీఐ(ఎం) నాయకులు మాకు అండగా ఉండి మళ్లీ గుడిసెలు వేయించారు. కచ్చితంగా సీపీఐ(ఎం) మాకు ప్రభుత్వం తరపున ప్రభుత్వ జాగాలు ఇప్పిస్తుందని నమ్ముతున్నాం. ఇప్పటికే చాలామంది గుడిసెలు వేసుకున్న అర్హులైన పేదలకు ప్రభుత్వ పట్టాలు ఇప్పించారు.

: మూడవత్ జ్యోతి, కుడా చెరువు వద్ద గుడిసెలు వేసుకున్న గృహిణి

ఎర్రజెండా మా అండ



ఎర్రజెండ్ మా అండ. దాదాపు 1500 మంది హనుమకొండ పైడిపల్లి డబ్బాల వద్ద గుడిసెలు వేసుకుని జీవిస్తున్నాం. మా అందరికీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంలో పట్టాలిప్పిస్తారని నమ్మకం ఉంది. సీపీఐ(ఎం) పార్టీకి ఎప్పటికీ మేము రుణపడి ఉంటాం.

: అంగిడి రమేష్. వరికోలు గ్రామం పరకాల మండలం

ఎర్రజెండాతోనే మాకు గుడిసెలు వస్తాయి



ఎర్రజెండాతోనే మాకు గుడిసెలు వస్తాయని నమ్మకం ఉంది. జన చైతన్య యాత్ర ప్రారంభ సభకు వచ్చిన తర్వాత ముఖ్య నాయకుల మాటలు వినడం వల్ల మాకు మనోధైర్యం వచ్చింది. ఇండ్లు వచ్చేవరకు ఎర్రజెండా పార్టీలో ఉండి తెగించి పోరాడుదాం.

: రాజు, జక్కలొద్దీ

నేను సైతం జన చైతన్య యాత్రకు

నేను సైతం జనచైతన్య యాత్రకు మేము సైతం అంటూ రెండు సంవత్సరాల బాబుతో తన తల్లి రావడం అక్కడికి వచ్చిన పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఒక కూతురు ఒక కొడుకుతో సభా ప్రాంగణానికి వచ్చాను. ఈ సభలో ముఖ్య నాయకులు మాట్లాడిన మాటలు వింటుంటే బీజేపీ ప్రభుత్వంను గద్దెకించే వరకు పోరాడుదామనే పోరాట పటిమ వచ్చంది. ముఖ్య నాయకులు అన్న మాటలు ఆసక్తిని కల్పించాయి. నిత్యవ సర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే నిరుపేదల బతుకులు మరింత దారిద్రంలోకి వెళ్తున్నాయి. బీజేపీ గద్దె దింపుటకే నేను సైతం పోరాటంలో ఉంటాను.



: ఓడపల్లి అనిత బెస్తం చెరువు

ఎర్రజెండా అండతోనే హక్కులు సాధిస్తాం

ప్రజల హక్కులు దినదినం కోల్పోతున్నాం. ఎర్రజెండా అండతోనే మహిళల హక్కులను సాధించుకుంటాం. కులం, వర్గం మతం అసమానతలు బిజెపిలో పెట్రేగిపోతున్నాయి. మహిళలపై హత్యలు అత్యాచారాలు, నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రాకుండా ఐక్యమత్యంతో అందరం ఉద్యమించాలని ముఖ్య నాయకులు చెప్పిన మాటలు మాలో పోరాటపటిమను పెంపొందించాయి.



: యాస్మిన్ కాశిబుగ్గ

బీజేపీని బొంద పెడుదాం

ప్రగతిశీల శక్తులకు తమ్మినేని పిలుపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీని బొందపెడుదామని, ప్రగతిశీల శక్తులు, బీజేపీ వ్యతిరేక పార్టీలకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో జనచైతన్య యాత్ర సందర్భంగా 'కుడా' మైదానంలో జిల్లా పార్టీ నాయకత్వంలో బహిరంగసభ జరిగింది. అంతకు ముందు ఉదయం కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద బైక్‌ర్యాలీని తమ్మినేని వీరభద్రం జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీగా 'కుడా' మైదానానికి చేరుకున్నారు. బహిరంగసభకు జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి అధ్యక్షత వహించారు. ఈ సభలో వీరభద్రం మాట్లాడుతూ బిజెపి దేశంలో మనుధర్మాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తుందన్నారు. కులవ్యవస్థను పెంచి పోషించి ఏ కులం వాళ్ల ఆ కులం పనులే చేయా లంటున్నారని, మాదిగలు చెప్పులే కుట్టాలని, మంగలి క్షౌవ రమే చేయాలన్న మనువు రాసిన ధర్మాన్ని అమలు చేయా లని చూస్తున్నారన్నారు. మనం కులం పోవాలనుకుంటుం టే, బీజేపీ కులాన్ని బలపరచాలని చూస్తుందన్నారు. బిజెపి మనుష్యుల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టే బీజేపీని ఓడించడమే ప్రధాన కర్తవ్యమన్నారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్న ప్పుడు అదే రాష్ట్రానికి చెందిన అదాని చిన్న వ్యాపారవేత్త, మోదీ ప్రధాని అయ్యాక అదాని లక్షల కోట్లకు అదిపతిగా మారాడన్నారు. అదాని ఎన్ని కుంభకోణాలు చేశాడో ఇటీవలె బయటపడిందన్నారు. ఈ విషయం పార్లమెంటులో ప్రశ్నిస్తే మోడీ పెదవి విప్పడం లేదన్నారు. లక్షల కుంభకోణాలు చేసిన అదానిపై మాట్లాడని ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత లపై చిన్న తప్పులకు సైతం కేసులు పెడుతున్నాడన్నారు. ఎమ్మెల్సీ కవిత తప్పు చేసినా కేసు పెట్టాల్సిందేనని, మరీ అదానిపై ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షా లను అణిచివేయడానికి చిన్న తప్పు దొరికినా పెద్దగా చూ పించి అణిచి వేయడానికి కేసులు పెడుతున్నారన్నారు. ఒకనాడు మోదీ విధానాలను సమర్థించిన సీఎం కేసీఆర్ ఇప్పుడు బీజేపీని వ్యతిరేకిస్తున్నాడన్నారు.టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి దేశంలో బీజేపిని ఓడించడానికి ప్రచారం చేయనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారని అం దుకు మనం బీఆర్ఎస్‌ను సమర్థించాల్సి వుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చా లని డిమాండ్ చేస్తున్నామన్నారు. పోడు భూములకు, పేదలు గుడిసెలు వేసుకున్న స్థలాలకు వెంటనే పట్టాలి వ్వాలన్నారు. హన్మకొండ, వరంగల్ నగరాల్లో పోలీసులు మూడుసార్లు గుడిసెలను కూల్చినా మళ్లీ గుడిసెలు వేసు కున్నారని, పేదలపై అక్రమ కేసులు పెట్టారన్నారు. సంప న్నులు ఆక్రమించిన భూములపైకి, అక్రమంగా నిర్మించిన భవనాలపైకి పోలీసులు పోవడం లేదన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా 22 జిల్లాల్లో లక్ష ఎకరాల్లో పేదలు గుడిసెలు వేసుకు న్నారన్నారు. వెంటనే ఆ పేదలందరికీ పట్టాలివ్వాలన్నారు. స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించామని, ఎమ్మెల్యేలు సహకరిస్తామని చెప్పారన్నారు. గుడిసెవాసులకు పట్టాలిచ్చే విషయంలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు.

మోదీ వచ్చిచూడు .. ఇండ్లు లేని పేదలను చూడు.. :

పోతినేని సుదర్శన్‌రావు

ప్రధాని మోదీ గత ఏడాది ఆగస్టు 15న ఆజాదీ కా అమృతోత్సవ్ కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో ఇండ్లు లేని వారు ఒక్కరుండరని చెప్పారని, ఇప్పుడు వరంగల్, హ న్మకొండ



నగరాలకు వచ్చి చూడాలని, ఎంత మంది ఇండ్లు లేని పేదలు ఎంత మంది వున్నారో తెలుస్తుందన్నారు. జీవో 58, 59 ప్రకారం గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టా లివ్వాలన్నారు. కొంత మంది కార్పొరేటర్లు పేదలు గుడిసెలు వేసుకుంటుంటే అడ్డుపడుతున్నారన్నారు. ఈ సభాస్థలిని గతంలో ఎవరు ఆక్రమించుకున్నారు ? అలాంటి ఈ ప్రభు త్వ భూమిని సీపీఐ(ఎం) న్యాయపోరాటం చేసి సాధించి ప్రభుత్వానికి అప్పగించిందన్నారు. రెండు పోరాట కేంద్రాల్లో పోలీసు అధికారులే గూండాలను పేదలు వేసుకున్న గుడిసెలపైకి పంపారన్నారు. నిండు గర్భిణి కడుపుపై తన్నారని, ఆ బాధితురాలిని పరామర్శిస్తే 'నా కడుపుపై తన్నారని, నా కడుపులోని బిడ్డ చచ్చినా, నేను చచ్చినా, ఈ భూమిని మాత్రం వదిలేదు లేదని' చెప్పిందన్నారు. ఈ భూ పోరాటాన్ని కొందరు అడ్డుకుంటుంటే, కొందరు సహకరిస్తున్నారని, సహకరిస్తున్న వారికి ధన్యవాదాలన్నారు.

మోదీ బినామి అదాని : చెరుపల్లి సీతారాములు

ప్రధాని మోదీ బినామినే అదాని అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మోదీ ప్రధాని కాగానే అదాని రూ.19 లక్షల కోట్ల ఆదాయానికి అధిపతిగా మారాడన్నారు. కుంభకోణాలు బహిర్గతం కావ డంతో నేడు రూ.7 లక్షల కోట్లకు పడిపోయాడన్నారు. మన సంపద అంతా మోదీ కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతు న్నాడన్నారు. ప్రభుత్వ భూమి అంటే మన భూమని, మనమే గుడిసెలు వేసుకుంటే భూబకాసూరులకు ఆక్రమించుకో వడానికి భూమి వుండదని, ఈ భూపోరాటానికి ఎర్రజెం డానే మీకు అండగా వుంటుందనికమ్యూనిస్టు పార్టీల పోరా టం ఫలితంగానే ఎన్నో సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. అలాంటి సంక్షేమ పథకాలను ప్రధాని మోదీ తీసివేస్తామంటున్నాడన్నారు. అలాంటి మోదీని ఓడించాల్సిన అవసరముందన్నారు.

పట్టాలిచ్చే వరకు పోరాటం సాగాలి :

జూలకంటి

గుడిసెలు వేసుకున్న స్థలాల్లో పట్టాలిచ్చే వరకు పోరాటం కొనసాగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు ఎవరికి ప్రయోజనం కలిగిస్తున్నాయో చెప్పడానికే జనచైతన్య యాత్రను ప్రారంభించామన్నారు. కేంద్రం నిత్యావసర సరు కుల ధరలను గణనీయంగా పెంచి సామాన్యుడు బతక కుండా చేసిందన్నారు. మోదీ ఇచ్చిన హామిలను తుంగలో తొక్కాడన్నారు. రైతాంగ, కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాడన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నాడన్నారు. రాష్ట్రంలో ఇండ్లు కావాలని 30 లక్షల మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారని, వారందరికీ ఇండ్లను నిర్మించి ఇవ్వాలన్నారు.

భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్న కేంద్రం

: మల్లు లక్ష్మీ

కేంద్ర ప్రభుత్వం భావప్రకటన స్వేచ్ఛను హరిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద చర్యలను వ్యతిరేకిస్తూ మాట్లాడిన కవులు, రచయితలు, కళాకారులు, అభ్యుదయ వాదులపై అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా అణిచివేస్తున్నారన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బిజెపి తెలంగా ణపై కాషాయ జెండా ఎగురవేయాలని ప్రయత్నిస్తుం దన్నారు. ఈ పోరాట గడ్డపై బిజెపిని గెలవనీయమన్నారు. మంద సంపత్ వందన సమర్పణ చేశారు. ఈ సభలో సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పాలడుగు భాస్కర్, అబ్బాస్, జిల్లా కమిటీ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, ఎం. చుక్కయ్య, జి. ప్రభాకర్‌రెడ్డి, టి. ఉప్పలయ్య, గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, మంద సంపత్, జి. రాములు, రాగుల రమేశ్, మిస్రిమ్ సుల్తాన, కాడబోయిన లింగయ్య, జిలుకర శ్రీనివాస్, తిరుపతి, దీప, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన బత్తుల పోషక్క కుటుంబానికి ఉప సర్పంచ్ శనిగల శ్రావణ్ కుమార్, జంగిడి లక్ష్మీ, కోడారి చిన మల్లయ్య ఆధ్వర్యంలో రూ.2వేలు, సన్న బియ్యం అందజేసి చేయుతనిచ్చారు. ఈ కార్యక్రమంలో కోడారి మల్లేష్, మెట్ల శంకరయ్య, పోచంపల్లి వెంకన్న, కావటి రమేష్, దండిగ చంద్రు, కట్టెకొల కుమార్, బొల్లం సమ్మయ్య పాల్గొన్నారు.



నేడు జరిగే సీపీఐ(ఎం)జనచైతన్య యాత్రను
జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ములుగు

నేడు ములుగు జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అమ్జద్ పాషా పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సంఘాల కార్యలయంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అమ్జద్ పాషా హాజరై మాట్లాడుతూ బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం, సంక్షేమ మతసామరస్యం, ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గపూర్ పాషా, మండల నాయకులు కలవల రవీందర్, ప్రజా సంఘ నాయకులు టిఎల్ రవి, గుగులోతు రమేష్, జాగటీ, రవితేజ, మందపల్లి స్వామి, కోయిల శివ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరుపు మయమైన భూపాలపల్లి...

జయశంకర్-భూపాలపల్లిలో
నేడు సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర
హాజరు కానున్న రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రం అంతా ఎరుపు మయమైంది. జిల్లా కేంద్రంలోని 5వ ఇంక్లైన్ నుండి హనుమాన్ దేవాలయం వరకు అదేవిధంగా అంబేద్కర్ సెంటర్ నుండి సుభాష్ కాలనీ వరకు స్వాగత తోరణాలు, సీపీఐ(ఎం) జెండాలతో అలంకరించారు. హాజరుకానున్న తమ్మినేని.. కేంద్ర బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర నేడు జిల్లా కేంద్రానికి రానుంది. ఈ యాత్రలో



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతోపాటు, కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి, సీతారాములు, పాలడుగు భాస్కర్ లతోపాటు పలువురు రాష్ట్ర కమిటీ నాయకులు హాజరు కానున్నారు.

యాత్ర సాగేదిలా....

జిల్లా కేంద్రంలో నేడు జరిగే జన చైతన్య యాత్ర ముందుగా ములుగు నుండి భూపాలపల్లికి చేరుకుంటుంది. 5వ



ఇంక్లైన్ నుండి జయశంకర్, అంబేద్కర్, రాజీవ్ చౌక్ మీదుగా హనుమాన్ దేవాలయం వరకు సాగుతుంది.అక్కడి నుండి డప్పు చప్పుళ్ల, కోలాటాలు, నత్యాలు భారీ బైక్ ర్యాలీ తో తిరిగి అంబేద్కర్ సెంటర్, బస్టాండ్, మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనకాల ఉన్నటువంటి సుభాష్ కాలనీ క్రీడా మైదానంలోని భారీ బహిరంగ సభకు చేరు కుంటుంది.

భారీగా జన సమీకరణ..

నేడు జిల్లా కేంద్రంలో జరిగే జన చైతన్య యాత్రకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో భారీగా జన సమీకరణకు ఏర్పాటు చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సుమారు 5,000మంది హాజరయ్యే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. జిల్లా కేంద్రం లోని సుభాష్ కాలనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనకాల ఉన్న క్రీడా మైదానంలో భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె. వెంకటేష్ పర్యవేక్షించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలకు మంచినీటి వసతి ,సరిపడా కుర్చీలు ఏర్పాటు చేశారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలు వర్షానికి తడవకుండా రైన్ కోట్స్,లేదా గొడుగులు వెంట తీసుకురావాలని సూచిస్తున్నారు.

పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు డ్రా పద్ధతిలో కేటాయింపు : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల ను లబ్దిదారులకు పూర్తి పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వేశాలపల్లి, (భాస్కర గడ్డ) వద్ద నిర్మాణం పూర్తయిన 544 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి పారదర్శకంగా , దరఖాస్తు దారుల మధ్య తేదీ. 22.3.23 ఉగాది పండుగ తదుపరి డ్రా తీసి లబ్దిదారులకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వేశాలపల్లి వద్ద నిర్మించిన రెండు పడక గధుల ఇండ్ల ను లబ్దిదారుల సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఎంపిక చేసి అప్పగించడం జరుగుతుందని, అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు.

భూ సర్వేయర్లుగా పని చేయుటకు దరఖాస్తులు ఆహ్వానం

భూ సర్వేయర్లుగా పనిచేయుటకు ఆసక్తి అర్హత కల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఆయన విలుతులతో మాట్లాడుతూ జిల్లా పరిధిలో భూ సర్వే నిమిత్తం పని చేసేందుకు ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు కావాలని, ఆసక్తి గల అభ్యర్థులు విద్యా అర్హతల ధ్రువీకరణ పత్రములు తో కలెక్టరేట్ లోని ఈ సెక్షన్ విభాగంలో సూపరింటెండెంట్ గా పని చేస్తున్న ఈ.శ్రీనివాస్ ను 799505026, 9652608367 నెంబర్ల నందు సంప్రదించాలని సూచించారు.

ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న కేంద్ర ప్రభుత్వం..

నేటి బహిరంగా సభను
విజయవంతం చేయాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని బిజెపి మతోన్మాద శక్తులను కూల్చివేయాలని సీపీ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు జే వెంకటేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షత వహించగా వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ సంపదనంతా అదానీ, అంబానీలకు కట్టబెడుతూ, దేశ ప్రజలపై భారాలను మోపుతూ దేశంలో 23కోట్ల మందిని పేదలుగా చేశారన్నారు. దేశంలో దళితులు, గిరిజనులపై దాడులు చేపిస్తూ, కులాలు, మతాల పట్ల చిచ్చులు పెట్టడంతో పాటు బీజేపీ ఎంఎల్ఎలు, ఎంపీలు, మంత్రులు తినేతిండిపై, వేసుకునే బట్టలపై ఆదిపత్య చిచ్చుపెట్టి దేశాన్ని మతోన్మాద దేశంగా మార్చాలనే వికత రాజకీయ క్రీడ ఆడుతుందన్నారు. దేశం మొత్తం మతోన్మాద బీజేపీ కోరల్లో చిక్కుకొని విలవిలాడుతుందన్నారు. సామాజిక న్యాయం కోస తరాతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్ల నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నదన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట పరం చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలు పూర్తిగా తమ రిజర్వేషన్లను కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నిత్యావసర సరుకులు, పెట్రోల డిజీల్, వంట నూనె, వంట గ్యాస్, ధరలు మూడింతుల పెరిగాయన్నారు. దానికి తోడు ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసీ, ఎయిర్ పోర్టు, రైల్వేను, సింగరేణిని ప్రైవేట్ పరం చేసి పేద నోట్లో మన్ను కొట్టిన నీచమైనా ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అన్నారు. తెలంగాణకు రైల్వేకోచ్ ప్యాక్టరీ ఇస్తానని, దానికి 40వేల మంది ఉద్యోగులను కూడ కెటాయిస్తానని చెప్పి మాట తప్పారన్నారు. నేడు దేశంలో నిరుద్యోగ వ్యవస్థ 70 ఏండ్లు వెనుబడి పోయిందన్నారు. పరిపాలించడంలో ప్రపంచంలో ఫెయిల్ అయినవారు 5 మంది ఉన్నారనీ, వారిలో ఒక్కరు ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇప్పటికైనా దేశ ప్రజలు బీజేపీ నిజా స్వరూపాలను తెలుసుకొని దేశంలో బీజేపీని గద్దెదించేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక్కటై పని చేయాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా ఇండ్లు లేని నిరుపేదలకు 120 గజాల ఇంటి స్థలాన్ని, జర్నలిస్టులకు సొంతింటి కళను నెరవేర్చాలన్నారు. -నేటి బహిరంగ సభను విజయవంతం చేయాలి. బీజేపీ చేపడుతున్న ప్రజా వ్యతిరేఖ, మతాన్మాద, కార్పోరేట్ విధానాలకు వ్యతిరేఖంగా సంభ్రమం, మత సామారస్యం, ప్రజా స్వామ్యం, సామాజీక న్యాయం సాధించడం కోసం మార్చి 17 నుండి సీపీఎం పార్టీ ఆద్వర్యంలో హన్మకొండలో ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైందని, ఈ యాత్ర నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చేరుకోని, జిల్లా కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ బహీరంగా ఏర్పాటు చేయడం జరు



గుతుందన్నారు. ఈ యాత్ర హన్మకొండ, ములుగ, భూపాలపల్లి, కొత్తగూడం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలో ఈనెల 29వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని నిర్వహించే భారీ బహీరంగా సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేణి వీరభద్రం, భూపాలపల్లి కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి, సీతారాములు పాలడుగు భాస్కర్, తదితరులు హజరవుతున్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు దామెర కిరణ్, కంపేటీ రాజయ్య వి. రాజయ్య, శ్రీకాంత్, లక్ష్మణ్, శ్రావణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

అకాల తుఫాన్‌తో మిర్చి రైతుల ఆందోళన

నవతెలంగాణ--ఏటూరు నాగారం ఐటిడిఏ



ఆకాలంగా కురిసిన వర్షంతో మిర్చి రైతులు మిర్చి కల్లాల వద్దకు పరుగులు తీశారు. వర్షంతో ఆరుగాలం కష్టించి పండించిన మిర్చి ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా మబ్బులతో కూడిన ఆకాశం అనుకోకుండా గురు, శుక్రవారాల్లో వర్షం కురవడంతో మిర్చి రైతులు దిగ్భ్రాంతికి గురయ్యారు. మబ్బులను పసిగట్టిన మిర్చి రైతులు ముందస్తుగానే బరకాలు, పరదాలను కల్లాల వద్ద ఏర్పాటు చేసుకోవడంతో మిర్చి తడవకుండా కాపాడుకున్నారు. అయినా కొన్ని ప్రాంతంలో మబ్బులతో ఏమవుతుందని నిర్లక్ష్యం చేసిన రైతులకు మాత్రం వర్షం దెబ్బతగిలింది. కొంత మేర మిర్చి తడిసినప్పటికీ కల్లాల వద్ద తడిసిన మిర్చిని తిరిగి ఆరబోసుకుంటున్నారు. మిర్చి కాయలు తడిస్తే వాటిపై మచ్చవస్తుందని ఆందోళన చెందుతున్నారు. గత ఏడాదిలాగ బీభ్సమైన వర్షాలు కురిసి ఉంటే రైతులకు భారీ నష్టం వాటిల్లేది. కానీ వాతావరణం మేఘావతం కావడంతో రైతులు జాగ్రత్తలను తీసుకొని బయటపడ్డారు. మరో రెండు రోజులు కూడా వర్షం ఉండడంతో రైతులు భయాందోళన చెందుతూ మిర్చి తడవకుండా కల్లాల వద్దనే పడిగాపులు కాస్తున్నారు. దుక్కులు దున్ని మొక్కేతతో మొదలైన మిరప చేన్లు చేతికి పంట వచ్చే సరికి రూ.50 వేల నుంచి ఒక లక్ష మేర పెట్టుబడి అవుతుంది. అకాల వర్షాలతో ప్రతి ఏడాది రైతులు నష్టాలకు గురవుతున్నారు. అయినా ప్రభుత్వం రైతులను ఆదుకోవడం విఫలమవుతుంది.

పరదాలను పంపిణీ చేయడంలో వ్యవసాయశాఖ విఫలం

ప్రతి ఏడాది మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ రూపంలో పరదాలను పంపిణీ చేసేంది. కానీ ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయశాఖ, హార్టికల్చర్ చేతులు ఎత్తివేయడంతో కష్టాలు తప్పడం లేదు. వ్యవసాయశాఖ పరదాలను అందిస్తోందని ఎదురు చూసిన రైతులకు చుక్కెదురైంది. ఇప్పటికైనా వ్యవసాయశాఖ అధికారులు స్పందించి రైతులకు పరదాలను సబ్సిడీలో అందజేయాలని రైతులు కోరుతున్నారు.

గులాబ్ తుఫాన్ తో రైతుల్లో గుబులు

నవతెలంగాణ-మంగపేట



రెండు రోజులుగా భీబత్సం సష్టిస్తున్న గులాబ్ తుఫాన్ తో మండల రైతుల్లో గుబులు మొదలైంది. తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా మబ్బులతో అక్కడక్కడ భారీ వర్షంతో పాటు జల్లులు పడుతుండడంతో మిర్చీ రైతులు కల్లాల్లోని పంటను కాపాడుకుంటానికి అష్టకష్టాలు పడుతున్నారు. గులాబ్ తుఫాన్ ప్రభావం మండలంలోని మిర్చీ, వరి రైతుల పంట కాపాడుకునేందుకు పరదాల కోసం పరుగులు పెడుతున్నారు. మండలంలోని సుమారు రండు వేల హెక్టర్లలో మిర్చీ పంట కోత దశలో ఉండి కల్లాల్లో ఉండగా వరి పంట సైతం కాంటాల పూర్తి చేసుకుని తరలింపునకు సిద్ధంగా ఉన్నాయి. ఈ తుఫాన్ ప్రభావం ఆయా రైతులపై పడడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గులాబ్ తుఫాన్ మరో మూడు రోజులున్నదని వతావరణ కేంద్రం చెబుతుండగా రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి డిమాండ్ చేశారు.

వర్షానికి దెబ్బతిన్న మొక్కలను వెంటనే సరి చేయాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారుల వెంట పడిపోయిన మొక్కలను వెంటనే సరి చేయాలని గోవిందరావుపేట గ్రామపంచాయతీ కార్యదర్శి దేగల శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 163 వ జాతీయ రహదారి వెంట వర్షానికి పడిపోయిన మొక్కలను సిబ్బందితో సరి చేయించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేసి పడిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మొక్కలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూసుకునేందుకు సిబ్బందితో నిరంతరం పని చేస్తున్నట్లు తెలిపారు. మొక్కలకు సపోర్ట్ కర్రలు వేసి మళ్లీ ట్రీ గార్డును సరిచేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మొక్కలు పడిపోయినట్లు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అకాల వర్షానికి మిర్చి పంటకునష్టం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం, శుక్రవారం కురిసిన అకాల వర్షానికి మిర్చి పంటకు నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేతికి వచ్చిన పంట కొంత కోతకు ఉండగా మరికొంత కల్లాల వద్ద ఉండటంతో వర్షంతో తడిసిన మిర్చి పంటరంగు మారిపోయి మార్కెట్లో ధర తగ్గిపోయే అవకాశం ఉందని ఆవేదన చెందుతున్నారు. మండలంలోని సూరారం బొమ్మపూర్ బెగులూరు అంబటిపల్లి మహదేవపూర్ బ్రాహ్మణపల్లి ఎలికేశ్వరం పెద్దంపేట గ్రామాల్లో మిర్చి తడిసి ముద్దయి పోయిందని ఆవేదన చెందుతున్నారు. నష్టపోయిన రైతులకు సర్వే చేసి మద్దతు ధర చెల్లించాలని రైతులు కోరుతున్నారు.



రోడ్డు ప్రమాదాలు నియంత్రించాలి

జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ కష్ణ ఆదిత్య సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో రోడ్డు రవాణా సంస్థ, పోలిస్‌శాఖ అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణకు అందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఎస్. కష్ణ ఆదిత్య ఓయస్డీ అశోక్‌కుమార్ తో కలిసి సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పస్రా, గోవిందరావుపేట జంగాలపల్లి క్రాస్ వద్ద హెూల్డింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇసుక లారీ అసోసియేషన్ వారితో మండలాల వారిగా అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్ తప్పనిసరి ఏర్పాటు చేయాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా మంజూరైన ఎదిరా, జగన్నా ధపురం, వెంకటాపురం, మంగపేట జాతీయ రహదారి పనులు త్వరితిగతిర పూర్తి చేయాలని అన్నారు. పందికుంట క్రాస్ వద్ద గట్టమ్మ వద్ద స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరి ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ జాతీయ రహదారులు వి రామారావు, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, రోడ్డు రవాణా సంస్థ అధికారి బి శ్రీనివాస్, ఈ ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసాగర్ రఘువీర్, డీఎంహెచ్‌ఓ అప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు మార్చి 31 వరకు పూర్తి చేయాలి

మన ఊరు మనబడిలో భాగంగా జిల్లాలో ఎంపిక చేయబడిన పాఠశాలలో అభివృద్ధి పనులు మార్చి 31 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్షించి కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ పనులు పూర్తిచేయాలన్నారు. మంగపేట గోవిందరావుపేట ఏటూరునాగారం వెంకటాపురం ములుగు మండలాల్లో ఎంపిక కాబడిన పాఠశాలల ప్రహారి పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో పూర్తి చేయబడిన పాఠశాల ప్రారంభోత్సవాలకు వారంలోగా మంత్రి పర్యటన ఉంటుందని సిద్ధం చేయాలని సూచించారు. విద్యాధికారి జి పానిని, పంచాయతీరాజ్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం పరిశీలించిన కలెక్టర్

వెంకటాపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం తళ్ళపాడు వద్ద ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్ష సెంటర్‌ను. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు అందించే పౌష్టికాహారం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి శుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఆసుపత్రిలో ఉన్న డాక్టర్ శ్రీకాంత్ ని ఆసుపత్రి గురించి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ములుగు వెలుగులో ప్రతి ఒక్క వైద్య సిబ్బంది అటెండెన్స్ వెయాలని, సమయపాలన పాటించాలని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు. మందుల నిలువలను పరిశీలించారు. ల్యాబ్‌లో రి ఏజెంట్స్ ఎప్పటికప్పుడు సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి సిబ్బంది ఆరోగ్య కేంద్రం చుట్టూ నీరు నిలుస్తున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఎస్‌ఐ తాజుద్దీన్, ఆసుపత్రి యందు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మహబూబ్ పాషా, ఆయుర్వేదిక్, డాక్టర్ అనిత హెల్త్ వెల్నెస్ క్లినిక్, స్టాఫ్ నర్స్ జ్యోతి, ఫార్మసిస్ట్ సంధ్య ఆయుర్వేదిక్, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ పాల్గొన్నారు.

స్పీడ్ పోస్టు ద్వారా శ్రీరామనవమి తలంబ్రాలు

నవతెలంగాణ- ములుగు

శ్రీరామనవమి సంధ్భంగా భద్రాచలం శ్రీ సీతారామస్వామి దేవస్థానం లో జరిగే సీతారాముల కళ్యాణానికి సంబంధించిన తలంబ్రాలు ఇంటి వద్దకే స్పీడ్ పోస్టు ద్వారా అందించడానికి తపాలా శాఖ సన్నాహాలు చేసిందనీ జిల్లా తపాలా శాఖ ఇన్స్పెక్టర్ సిహెచ్ రామ్మూర్తి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంత్రాలయ అర్చన కళ్యాణ తలంబ్రాలు 450 రూపాయలు, ముత్యాల తలంబ్రాలు 150 రూపాయల అని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ ప్రశాంత్, ఎంఓ అశోక్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ వెనుకాల ప్రభుత్వ పెద్దల హస్తం ఉంది

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు



గ్రూప్1, ఏఈ పేపర్ లీకేజీకి కారణమైన టీఎస్‌పిఎస్సి చైర్మన్ ను తొలగిం చాలని హైదరాబాద్ గాంధీ భవన్‌లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేన రెడ్డి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వ హించిన నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క మద్దతు తెలిపి మాట్లాడారు. టీఎస్‌పిఎస్సి ప్రశ్నాపత్రాలు ఎలా లీక్ అయ్యాయో చైర్మన్, సీఎం ఇప్పటి వరకు వివరణ ఇవ్వలేదన్నారు. టిఎస్‌పిఎస్సి రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారన్నారు. గ్రూప్-1 పేపర్ కూడా లీక్ అయ్యిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దీంతో గ్రూప్-1 అభ్యర్థులు గందరగోళంలో పడిపోయారన్నారు. ప్రశ్నాపత్రాలు దాచిన స్ట్రాంగ్ రూమ్ లోకి ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఎలా వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాక ప్రభుత్వం నిర్వహించిన అన్ని పరీక్షలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మహదేవపూర్

మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కిరణ్ ఎస్సై రాజ్ కుమార్ హెచ్చరించారు. మహదేవపూర్ మండలం రాపల్లి కోట గ్రామంలో శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టులు గ్రామాల్లో సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ పోలిస్ సిబ్బంది, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని రాపల్లికోట క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం మహదేవపూర్ ఎస్సై భవాని సేన ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలకు సరియైన ధ్రువీకరణ పత్రాలు ఉంచుకోవాలన్నారు. వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు.



ఊరట్టంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ములుగు జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ఊరటం గ్రామపంచాయతీ లో గల సిసి రోడ్డును శుక్రవారం ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, స్థానిక సర్పంచ్ గొంది శ్రీధర్ లు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిసి రోడ్లు మంజూరు చేసింది అని తెలిపారు. గ్రామాల అభివద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని కొనియాడారు. సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాగతి మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప, గ్రామ కమిటీ అధ్యక్షులు గజ్జల మహేష్, నెంబర్లు సమ్మక్క, విజయ్, గజ్జల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగొండ అశోక్ రెడ్డి నీలం రాములు, యూత్ నాయకులు మల్ల సతీష్, మలిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ - ములుగు



ప్రజలకు అసంక్రమిత వ్యాధుల కు సంబంధించి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లెం అప్పయ్య ఆదేశించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ అభివద్ధి కార్యాలయంలో అసంక్రమిత వ్యాధులపై శుక్రవారం జిల్లాలోని వైద్యాధికారులకు, వైద్య పర్యవేక్షణ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. డబ్ల్యూహెచ్వో నుండి డాక్టర్ సత్యేంద్రనాథ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ పరీక్షలు చేసి వ్యాధు లను సక్రమంగా నిర్ధారించి మందులు అందించాలన్నారు. డాక్టర్ సత్యేంద్రనాథ్ మాట్లాడారు. వయోవృద్ధులకు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. జిల్లాలో రక్త పోటు, మధుమేహం బాధితులుంటే మందులు సక్రమంగా అందించాలని అన్నారు. అనుమానిత క్యాన్సర్ రోగులను నిర్ధారణ కొరకు, చికిత్స నిమిత్తం రిఫరల్ సెంటర్స్ కి పంపించాలన్నారు. సంబంధిత వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సైకియాట్రిస్ట్ డాక్టర్ సాత్విక, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ వైద్యాధికారులు, స్టాఫ్ నర్స్, వైద్య, సిబ్బంది డెమో తిరుపతయ్య, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ వి.వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ కెపి సంపత్ రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీబీ పట్ల అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని వైద్య సిబ్బంది ప్రజా ప్రతినిధులందరికీ టీబీ నిర్మూలన పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రాణీ బాయి రామారావు పాల్గొని మాట్లాడుతూ వైద్య సిబ్బంది టీబీ వ్యాధిగ్రస్తులకు 6 నెలలు మందులు క్రమం తప్పకుండా వాడేటట్లు చూడాలని తెలిపారు. జెడ్పీటీసి గుడాల అరుణ శ్రీనివాస్ మాట్లాడుతూ టీబి వ్యాధి లో దగ్గు జ్వరం కలిగిన వారిని వెంటనే గుర్తించి తెమడ పరీక్ష చేయించాలన్నారు. టీబీ నిర్ధారణ అయితే మందులు ఇస్తు ఆరోగ్య సలహా లు ఇవ్వాలని తెలిపినారు. కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుస్మిత మాట్లాడుతూ టీబీ బాధితులు ఆరు నెలల మందులు వాడితే తగ్గుతుందని అన్నారు. ఈనెల 24న మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ లలో టీబీ అవగాహన కార్యక్రమంలు జరుగుతాయన్నారు. సర్పంచ్ శ్రీపతి బాపు, నాగుల లక్ష్మారెడ్డి, ఎంపిటిసి రేవెళ్ళి మమత, జయశ్రీ, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్, ఏపీఎం రవీందర్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ స్వామి, హెచ్‌వి సమ్మ, హెల్త్ అసిస్టెంట్ రాజ రమణయ్య పాల్గొన్నారు.

క్షయ వ్యాధి రహిత మండలం గా ఉండాలి

నవతెలంగాణ-టేకుమట్ల

జిల్లాలో టేకుమట్ల మండలం క్షయ వ్యాధి రహిత మండలం గా ఉండాలని వెలిశాల పీహెచ్ సి డాక్టర్ ఆశాజ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని రామ కృష్టాపూర్ టి గ్రామంలో ని ఎమ్మార్సీ భవనంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి , జెడ్పీటిసి పులి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆశాజ్యోతి మాట్లాడుతూ రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరము, ఆకలి మందగించడం, బరువు తగ్గడం క్షయ వ్యాధి లక్షణాలు అన్నారు. ఇటువంటి వారు తెమడ పరీక్ష లు చేయించుకోవాలన్నారు. గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అన్ని శాఖల ఉద్యోగులు, వైద్య సిబ్బందికి సహకరించి క్షయ వ్యాధి నిర్మూలన మం డలంగా చేసుకోవాలన్నారు. ఎంపీడీవో అనిత, ఎంపీ ఓ సురేష్,ఎపివో మాధవి, సూపర్వైజర్ సంగీత రాణి, టీవీ సూపర్వైజర్ రవీంద్ర నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

టిబి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ-గణపురం

టిబి రహిత గ్రామాలుగా తీర్చిదద్దాలని ఎంపీపీ కావటి రజిత రవీందర్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టిబి వ్యాధిపై అంగన్వాడి. లు ఆశ వర్కర్లు. ఏఎన్ఎంలు. వైద్య సిబ్బంది. ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిబి వ్యాధి అంటూ వ్యాధి అని. దానికి మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. టీబి పై నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ టిబి పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి. వైస్ ఎంపీపీ అశోక్. ఏపిఎం ధర్మేంద్ర. డాక్టర్ లు అన్వేషిని. అనూష. స్వాతి. ఎంపీటీసీలు మోటాపోతుల శివశంకర్ గౌడ్. మంద అశోక్ రెడ్డి .తదితరులు పాల్గొన్నారు

తమ్మినేని వీరభద్రంను కలిసిన తూర్పు ఎమ్మెల్యే



నవతెలంగాణ-మట్టెవాడ

ఓరుగల్లునగరంలో ఆజాంజాహిమిల్ గ్రౌండ్లో సీపీఐ ఎం పార్టీ తలపెట్టిన జనచైతన్య యాత్ర ప్రారంభ బహిరంగ సభకు విచ్చేసిన పార్టీ రథసారథి, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తమ్మినేని వీరభద్రంను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇద్దరి మధ్యలో జిల్లాలో రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితిపై సిపిఐ ఎ పార్టీ పేదల కోసం పోరాడుతున్న పరిస్థితులపై చర్చించుకున్నారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని గన్నారంలో కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు శుక్రవారం సర్పంచ్ కుక్కల భాస్కర్ ఆధ్వర్యంలో ఎంపీపీ జినుగుఅనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగుకుమార్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ డబ్బులు అహర్హులందరికీ అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ వైస్ చైర్మన్ చెల్లోజు వెంకటాచారి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉప సర్పంచ్ మండల శ్రీలత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బెల్లి పెద్దాపురం, సుధాకర్, సాంబ శివ తదితరులు పాల్గొన్నారు.

ఆయకట్టు రైతులు అధైర్య పడవద్దు : ఎంపీపీ



నవతెలంగాణ-ఖానాపురం

పాకాల ఆయకట్టు రైతులు అధైర్య పడవద్దని చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామని స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు అన్నారు. ఈ సందర్భంగా వారు తుంగబంధం చివరి ఆయకట్టైన దుంపిల్లపాయ, వీరయ్య పాయ, గంగాదేవి పాయ చివరికి ఆయకట్టు నీటిపారకంను శుక్రవారం ఉదయం పరిశీలించి మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాకాల ఆయకట్టు క్రింద రైతులు సుమారు 25వేల ఎకరాల వరి సాగు చేస్తున్నారని, పంట చివరి దశ వరకు పూర్తిస్థాయిలో నీరు అందిస్తామన్నారు. రైతుల కష్టాలను చూసి స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గోదావరి జలాలను పాకాలకు తీసుకువచ్చామని, రెండు పంటలకు సరిపోను నీరుపూర్తిస్థాయిలో ఉందని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రైతుల పంట పొలాలకు నిరంధించే భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు అహర్నిశలు శ్రమించి నీటిపారుదలను పరిశీలిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ భూసరమా అశోక్ యాదవ్, ఉప సర్పంచ్ సామెల్, రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బందారపు శ్రీనివాస్ గౌడ్, వార్డు మెంబర్లు కోరే రాము, పోతరాజు కుమార్, లస్కర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1ప్రిలిమ్స్ పరీక్షను వెంటనే రద్దు చేయాలి : బీఎస్పీ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గ్రూప్-1 పరీక్షలను వెంటనే రద్దు చేయాలని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గం ఈసీ మెంబర్ దాట్ల నరేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ ద్వారా నిర్వహించిన గ్రూపు-1 ప్రిలిమ్స్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని, పేపర్ లీకులను సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని, తక్షణమే టీఎస్‌పీఎస్సీ ఛైర్మెన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతి, యువకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బీఆర్ఎస్ పార్టీ, తక్షణమే టీఎస్‌పీఎస్సీ అన్ని పరీక్షలను రద్దుచేసి, మళ్ళీ నిర్వహించాలని కోరారు. శాంతియుతంగా నిరుద్యోగుల కోసం ఆమరణ నిరాహార దీక్ష బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో, చేస్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర ప్రకాష్, అంబాల చందు, పున్నం, రాజేందర్, మనీ చందు, అంబాల అనిల్, రజనీకాంత్ పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులే పునాదులు

నవతెలంగాణ-నడికూడ

పిల్లల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులే పునాదులని హెచ్ఎం పట్టాభి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్‌లో నిర్వహించే సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా హాజరు కావాలని ఇంటింటికి తిరుగుతూ శుక్రవారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సయ్య,రాజ్ మహమ్మద్, తిరుపతయ్య, శివ చేతన్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు



నవతెలంగాణ-రాయపర్తి

'ప్రజల వద్దకు ఆర్టీసీ' అనే కార్యక్రమంతో ఆర్టీసీ సేవలను గ్రామస్థాయి వరకు విస్తృతంగా విస్తరించడం జరుగుతుందని టీఎస్ ఆర్టీసీ వరంగల్-1 డిపో మేనేజర్ పి.శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొండూరులో సర్పంచ్ కర్ర సరితరవీందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేస్తే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హితవు పలికారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ల అనుభవజ్ఞులై ఉంటారని సురక్షితంగా గమ్యస్థానానికి చేరుస్తారని తెలిపారు. ఆర్టీసీ బస్సు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. ఆర్టీసీలో వికలాంగులకు 50 శాతం చార్జీ రాయితీతో బస్సులో ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. స్కూలు పిల్లలకు ఫ్రీ బస్సు పాస్‌లు, కాలేజీ పిల్లలకు రాయితీతో కూడిన బస్సు పాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. అడ్వాన్సు లేకుండా పెళ్లిళ్లకు శుభకార్యాలకు బస్సులను అద్దెకు ఇవ్వడం జరుగుతుందన్నారు. తిరుమల దైవదర్శనానికి ఆర్టీసీ బస్సు టికెట్లను బుక్ చేసుకుంటే దర్శన టికెట్లు పొందవచ్చని, సీతారాముల కళ్యాణానికి రూ.116 రూపాయలు చెల్లిస్తే ముత్యాల తలంబ్రాలు మీ ఇంటి వద్దకే తెచ్చి ఇస్తామని వివరించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.


బోల్లోనిపల్లిలో బద్ది పోచమ్మ జాతర మహోత్సవం



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని బోల్లోనిపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన బద్ది పోచమ్మ బోనాల జాతర మహోత్సవం శుక్రవారం నిర్వహించగా బోనాల జాతరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బద్ది పోచమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామస్తులకు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు,తాత్కాలిక మరుగుదొడ్ల ఇతరసౌకర్యాలు కల్పించకపోవడంతో భక్తులు అనేక అవస్థలు ఎదుర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్ది పోచమ్మ తల్లి పూజారి కూన నారాయణస్వామి రమ, స్థానిక సర్పంచ్ తిప్పని సజన లింగమూర్తి, ఎంపీటీసీ బోళ్ళ శ్రీలత రమేష్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ ప్రవీణ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, బోళ్ళ రమేష్, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.


ఎస్ఎస్‌సి పరీక్షలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్



నవతెలంగాణ-సుబేదారి

ఎస్ఎస్‌సి పరీక్షలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ హన్మకొండ జిల్లా విద్యా శాఖఅధి కారి అబ్దుల్‌హై నిర్వహించారు.శుక్రవారం హనుమకొండ తమ కార్యాలయంలో ఎసిజిఇ చలపతి రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ లో చీఫ్ సుపెరిండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులకు పరీక్షల నిర్వహణకోసం నియమ నిబంధనలు తెలియచేశారు. డీ ఈవో మాట్లాడుతూ పరీక్షలు సజావుగా జరపాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రటరీ రాజన్న, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ శ్రీనివాస్, గెజిటెడ్ హెచ్ఎమ్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామకష్ణ, ఎమ్ఈవో రవిందర్, పవర్ పాయింట్ ప్రజెంటేషనర్ రమేష్ పాల్గొన్నారు.

పులిగిల్ల గ్రామంలో ఇంటింటికి గన్నోజు



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ఇంటింటికి కరపత్రాలను పంచుతూ తెలుగు దేశంపార్టీని ఆదరించాలని రాబోయే రోజులలో పరకాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తామని గన్నోజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు లక్కం ప్రకాష్, దెయ్యాల చంద్రమౌళి గారు, గంగబోయిన రవీందర్, శివ, సుంకర దిలీప్, చితురాల రామన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష రాయనివ్వలేదని విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ఇన్విజిలేటర్ అత్యుత్సాహంతో ఘటన

రెండు గంటల పాటు జీజేసీ ముందు ఆందోళన



నవతెలంగాణ-హసన్‌పర్తి

పరీక్ష వ్రాయనివ్వలేదని విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం హసన్‌పర్తి మండలంలోని చోటు చేసుకుంది. ఇన్విజిలేటర్ అత్యుత్సాహమే ఘటనకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. రెండుగంటల పాటు హసన్‌పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఆందోళన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని ఎర్రగట్టుగుట్ట ఎస్ఆర్ఐ కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినీ ఫౌజియా (16) శుక్రవారం హసన్‌పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ పరీక్ష రాసేందుకు హాజరైంది. వికలాంగురాలైన విద్యార్థినీ ఫౌజియా పరీక్ష రాస్తుండగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్ చూసి రాస్తున్నావంటూ పరీక్ష పేపర్ తీసుకొని వేధింపులకు గురిచేసింది. విద్యార్థిని ఎంతనచ్చజెప్పినా వినకుండా పరీక్ష ముగిసే ముందు ఇన్విజిలేటర్ పరీక్ష పేపర్ అన్సర్ షీట్‌లో కొట్టివేసి ఇచ్చారని తనకు అన్యాయం జరిగిందంటూ కన్నీరుమున్నీరుగా విలపించింది. అయితే అక్కడే చీఫ్‌సుపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ సునిత ఇంకా నిన్ను మాస్‌కాపీయింగ్ కింద బుక్‌చేసి డిబార్ చేయనందుకు సంతోషించాలని ఇన్విజేటర్‌కు సపోర్టు చేసినట్లు బాధిత విద్యార్థిని తెలిపింది. అయితే మాస్ కాపీయింగ్‌కు పాల్పడినట్లు గుర్తిస్తే సంబంధిత ఆదారాలతో విద్యార్థినీపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా ఆ విద్యార్థిని పరీక్ష పేపర్ తీసుకొని కాలయాపన చేయడమే కాకుండా ఎలాంటి ఆధారాలు లేకుండా విద్యార్థినీకి అన్యాయం చేయడంపై ఎస్ఆర్ఐ కళాశాల యాజమాన్యంరాజుకుమార్, గట్టయ్యలు చీఫ్ సుపరింటెండెంట్‌ను ప్రశ్నించారు. అక్కడ జరుగుతున్న విషయంపై మనస్థాపం చెందిన విద్యార్థిని ఫౌజియా పదేపదే ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంపై కళాశాల యాజమాన్యం, ప్రభుత్వ కళాశాల ఇన్విజిలేటర్లు, స్థానిక ఏఎస్సై జనార్ధన్‌లు ఆందోళనకు గురయ్యారు.

పరిస్థితి విషమిస్తుందని గ్రహించిన జిల్లా పరీక్షల నియంత్రణ అధికారులు సమస్య సద్దుమణిగేందుకు ప్రయత్నం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించి విద్యార్థినీకి అన్యాయం చేసిన ఎగ్జామ్ చీఫ్ సుపరింటెండెంట్‌ను విదుల నుంచి తొలగించి ఆమె స్థానంలో మరొకరిని నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. అనంతరం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థినీ ఫౌజియాను తల్లిదండ్రులకు అప్పగించడంతో ఉత్కంఠకు తెరపడింది.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ చట్టాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపైన శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతనజిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగినప్పుడు వెంటనే స్పందించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి త్వరగా చార్జిషీట్ నమోదు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు తెలిపారు.అదే విధంగా కేసులునమోదై నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్న బాధిత ఎస్సీ,ఎస్టీలకు న్యాయం జరిగి త్వరగా నష్టపరిహారం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.వరంగల్ జిల్లా పరిధిలో 27కేసులు పెండింగ్‌లో ఉన్నాయని. ఎలాంటి దర్యాప్తు కూడాత్వరగా పూర్తి కావాలన్నారు. నేరాలకు పాల్పడిన వారు ఎట్టి పరిస్థితిలో కేసుల నుంచి తప్పించుకోకుండా చూసి వారికి చట్ట పరిధిలో తగిన శిక్ష పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీనెల 30న జరిగే సివిల్స్‌రైట్స్ డేకి సంబంధించి అందరికి సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ డీసీపీ బారి, డిసిపి ఈస్ట్ జోన్ వరంగల్ కరుణాకర్, అగ్రికల్చర్ జే డీ ఉషాదయాల్, యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఇందిర, బీసీ వెల్ఫేర్ అధికారి శంకర్‌నాయక్, కమిటీ సభ్యులు బిర్రు మహేందర్, మాంకాలయాదగిరి, పాలకుర్తి విజయ్‌కుమార్, భూక్య హుస్సేన్, నమిండ్ల చినస్వామి, సిహెచ్ సమ్మయ్యకే శోభారాణి, వాసం సాంబయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీ రంగనాథ్ చిత్ర పటానికి రైతు క్షీరాభిషేకం

వేధించిన 11 మందిపై కేసు నమోదు

సీపీ స్పందనపై బాధిత కుటుంబ సభ్యుల హర్షం



నవతెలంగాణ-నర్సంపేట

భూమిని విక్రయించాలని ఒత్తిడి చేస్తూ వేధింపు చర్యలకు పాల్పడిన 11 మందిపై కేసు నమోదు చేసి అండగా నిలిచినందుకు ఓ రైతు కుటుంబం హర్షం వెలుచ్చుతూ సీపీ రంగనాథ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. శుక్రవారం తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట పట్టణానికి చెందిన నాడెం వీరస్వామి, రాజ్యలక్ష్మీ దంపతులు సీపీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడంపై చర్చనీయానీంశమైంది. బాధిత రైతు వీరస్వామి మాట్లాడుతూ నర్సంపేట శివారులో తనకు చెందిన 2 ఎకరాలలో 20 గుంటల భూమిని 2018లో ఏనుగల్ తండాకు చెందిన బ్యాంకు ఉద్యోగి భానోతు అనిల్ నాయక్ భార్యకు అతని సోదరుడు సునిల్ నాయక్‌కు విక్రయించానని, హద్దులు కూడా ఏర్పరచి అప్పగించానని తెలిపాడు. మిగతా ఉండబడిన తన భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నానని ఇటీవల మరో 10 గుంటల భూమిని కూడా అమ్మకం చేయాలని తనను ఒత్తిడి చేశారని చెప్పారు. తాను అమ్మకం చేయనని చెప్పినా అనిల్ నాయక్, సునిల్ నాయక్ మరికొందరు కలిసి తరుచూ తనను వేధిస్తుండగా మనోవేధనకు గురి అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశాడు. దాడికి యత్నించి పొలాన్ని ధ్వంసం చేసి హద్దు రాళ్లను తొలగించారని వాపోయాడు. తాను ప్రాధేయడినా వినిపించుకోలేకపోగా కులం పేరుతో దుషించానని ఫిబ్రవరి 27న పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసులు పెట్టారని తెలిపాడు. ఇట్టి విషయంపై విచారణ చేసి తానకు న్యాయం చేయాలని పోలీసులను ప్రాధేయపడినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఈ విషయంపై సీపీ రంగనాథ్‌ను ఆశ్రయించి తనకు జరిగిన అన్యాయం పట్ల ఫిర్యాదు చేశానని దీనిపై వెంటనే సీపీ స్పందించి విచారణ చేపట్టారన్నారు. తనపై నమోదు చేసిన అట్రాసిటీ కేసు తప్పుడుగా పరిగణించారని, వేధించిన 11 మందిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని సీపీ రంగనాథ్ పోలీసు అధికారులను ఆదేశించారని చెప్పారు. తనకు జరిగిన తక్షణమే స్పందించిన సీపీ రంగనాథ్‌కు రైతు వీరస్వామి అతని భార్య రాజ్యలక్ష్మీ కృతజ్ఞతలు చెప్పారు. కాగా రైతు కుటుంబం సీపీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేయడంపై పలువురు చర్చించుకోవడం కన్పించింది.

బ్యాంకులు సకాలంలో రుణాలు అందించాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బ్యాంకర్లకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పంట రుణాల కింద రూ.1432 కోట్లు, అనుబంధ రంగాల రుణాల కింద రూ.400కోట్లు మొత్తం రూ.4444.46 కోట్ల లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. రైతులకు గత డిసెంబర్ వరకు రూ.1014.41 కోట్లు వ్యవసాయ పంట ఋణాలుగా అందచేయడం జరిగిందన్నారు. వ్యవసాయ దీర్ఘకాలిక ఋణాలుగా రూ.995.08 కోట్లతో మొత్తంగా వ్యవసాయ రంగానికి రూ.2131.18 కోట్లు బ్యాంకుల ద్వారా రుణాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. సూక్ష్మ ఋణాలకింద సూక్ష్మ,చిన్నమధ్య స్థాయి పరిశ్రమలకుగాను రూ.1156.83 కోట్లు ఇవ్వడం జరిగిందని, విద్యాఋణాలుగా రూ.16.07కోట్లు, గృహ ఋణాలుగా రూ.39.55 కోట్లు అందించడం జరిగిందని, అంతే కాకుండా ప్రాధాన్యతా రంగాలకు రూ.3375.59 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. .జిల్లాలో మహిళా సంఘాలకు రూ.469 కోట్ల ఋణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, దీనిలో ఇప్పటి వరకు సంఘాలకు గాను 349 కోట్లు అందించి 74 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని అన్నారు.

అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు వెంటనే అందించాలని, రెన్యువల్ లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు. మెప్మా క్రింద 476 సంఘాలకు గాను రూ.25 కోట్ల లక్ష్యానికి గాను రూ.215 కోట్లు ఋణాలుగా అందించడం జరిగిందన్నారు. వీధి వ్యాపారులకు అందించే రూ.20 వేల ఋణానికి సంబంధించి జిల్లాలో 6134 వీధి వ్యాపారులకు ఇంకా 1866 విధి వ్యాపారులు కు లోన్ పెండింగ్ ఉందని, వీటిలో ప్రధాన బ్యాంకులైన ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంక్‌లు కూడా ఉండటం శోచనీయమన్నారు. సత్వరమే వారికి లోన్ మంజూరు చేయాలన్నారు. పీఎంఈజీపీ కింద 46 యూనిట్లు మాత్రమే మంజూరు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు. విధులలో అలక్ష్యం వీడాలని ఆమె హితావు పలికారు. అటల్‌పెన్షన్ యోజనపథకం కింద 41వేల పెన్షన్‌లు ఎన్రోల్ అయ్యాయన్నారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన పథకం కింద 74,648 మంది సభ్యులకు ఇన్సూరెన్స్ కల్పించినట్లు తెలిపారు. కిసాన్ క్రెడిట్ పతాకాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకొనే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని ఆదేశించినారు. బ్యాంకు అధికారులు తమ బ్యాంకు ప్రగతి నివేదికలు ప్రతి 15 రోజులకు ఒక్కసారి ఖచ్చితంగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎల్‌డిఎం శ్రీనివాస్, నాబార్డ్ డిడిఎం చంద్రశేకర్, అనిల్ కల్పోరే, జిల్లా అధికారులు శ్రీనివాస్, ఇండస్ట్రీస్ జీఎం హరిప్రసాద్, శ్రీనివా స్, మాధవిలత, ప్రేమకళా రెడ్డి, రామనర్సయ్య, ఫిషరీస్ ఆఫీసర్ విజయభారతి, మెప్మా పీడి భద్రు, సురేష్ బాబు, శ్రీధర్ రెడ్డి,కెనరా బ్యాంక్ రంజీత్ కుమార్ ఇతర బ్యాంకుల ,మేనేజర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీల ఆరోగ్యంపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టెన్త్ విద్యార్థినిల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు, రక్తాహీనత సమస్యను తొలగించేందుకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయుష్ జిల్లా ఇంఛార్జి డాక్టర్ యస్. మహేంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలమచిలీ బజార్‌లో నేషనల్ ఆయుష్ మిషన్ స్కూల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్యను అధిగమిస్తే విద్యార్థులు చదువుపై ఏకాగ్రతను సాధించే అవకాశం వుంటుందన్నారు. విద్యాశాఖ సహకారంతో మూడు రోజుల పాటు వివిధ పాఠశాలల్లో అవగాహన కల్పించడం జరుగుతోందని అందులో భాగంగా హనుమకొండ జిల్లాలో 9 ప్రభుత్వ బాలికలపాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించి ఆయుష్ కీట్ లను అందజేశారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థుల మానసిక వత్తిడిని తగ్గించేందుకు కౌన్సెలింగ్ అలాగే జ్ఞాపకశక్తిని, వ్యాధినిరోధక శక్తి పెంపొందించడం కోసం ఆయుష్ కిట్ ఉపోయోగపడుతోందన్నారు.

అజంజహిమిల్ గ్రౌండ్‌కు భారీగా తరలిన సీపీఎం శ్రేణులు



నవతెలంగాణ-కాశిబుగ్గ

బీజేపీ మతోన్మాద, కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యత, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం శుక్రవారం నగరంలో ఆజంజాహిమిల్ గ్రౌండ్‌లో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన జనచైతన్య యాత్ర బహిరంగ సభకు సిపిఎం శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. సిపిఐ (ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి ఎండి బషీర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు అక్కినపల్లి యాదగిరిల ఆధ్వర్యంలో ఎంహెచ్‌నగర్ 2, పైడిపల్లి, కొత్తపేట గుడిసె వాసులు భారీసంఖ్యలో తరలివెళ్లారు డీజే పాటలతో మహిళల కోలాటం నత్యాలతో బాలాజీ నగర్ జంక్షన్ నుండి ప్రారంభమైన ర్యాలీ కాశిబుగ్గ జంక్షన్, వెంకట్రామ మీదిగా ఆజంజాహి మిల్ గ్రౌండ్ కు చేరుకుంది.

బీఆర్ఎస్‌లో చేరిన ఫకీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు ఫక్రోద్దీన్ షేక్ శుక్రవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో శివనగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లీడర్ క్యాడర్ లేని పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీని తిరస్కరిస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మేము చేస్తున్న అభివద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఫక్రోద్దీన్ కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఫక్రొద్దిన్ మాట్లాడుతూ తూర్పు లో ఎమ్మెల్యే చేస్తున్న అభివద్ధి పనులు చూసి గత నాయకులు పట్టించుకోకుండా వాడుకొని వదిలేసారనీ, కాని ఎమ్మెల్యే నరేందర్ మంచితనం నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో చేరుతున్నానని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఫకీర్ల కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉల్ఫాత్,ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంప్రదాయ వైద్య విధానాలపై అవగాహన

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల బాలిక పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య శాఖ, మంత్రిత్వ ఆయుష్మాన్ శాఖ ఆధ్వర్యంలో సాంప్రదాయ వైద్య విధానాలపై అవగాహన సదస్సు ఆయుర్వేద వైద్యురాలు శ్రీలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలుసూచనలు చేశారు.అనంతరంవిద్యా ర్థులందరికీ రాగిలడ్డు రోజు తీసుకోవడం వల్ల వచ్చే ఆరోగ్య ప్రయోజ నాల ను గురించి వివరించారు. అనంతరం పాఠశాలలలోని విద్యార్థులందరికీ రాగి ల డ్డులను పంపిణీ చేశారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఆయు ష్మాన్ కిట్స్ పై అవగాహన కల్పించి,ఆయుష్మాన్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ మేనక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్ మృతి



నవతెలంగాణ-పరకాల

తీవ్రఅనారోగ్యంతో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్‌కుమార్(50) హైదరాబాదులోనే నిమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి కథనం ప్రకారం గత కొంతకాలం నుండి తీవ్రఅనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం పరకాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డికి తెలవగానే వెంటనే హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి చేరుకొని మృతికి గల కారణాలను తెలుసుకొని గ్రంథాల సంస్థ చైర్మన్ పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ బొచ్చు వినయ్ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలంగాణ ఏర్పాటు సాధనలో తన సేవలు మరువలేనివన్నారు. నేడు వినయ్‌కుమార్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి కన్నీటి పర్యంతరమయ్యారు. శనివారం అంత్యక్రియలు పరకాలలో జరిగే విధంగా ఏర్పాటు చేయాలని పట్టణానికి చెందిన పలువురు నాయకులను ఆదేశించారు.

అంగన్‌వాడీ టీచర్లకు ఆటల పోటీలు

నవతెలంగాణ-నడికూడ

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా పరిధిలో జరిగే మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన రెండుసెక్టార్ల అంగన్వాడి టీచర్లకు టగ్ఆఫ్ వార్, కుర్చీ పరుగు ఈ రెండు ఆటల పోటీలను నిర్వహించారు. మార్చి 23న విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్ కవిత, హెచ్ఎం పట్టాభి, ఉపాధ్యాయులు నర్సయ్య అంగన్వాడి టీచర్లు తదితరు పాల్గొన్నారు.


అర్చరీ పోటీల్లో ఆర్‌డిఎఫ్ విద్యార్థికి సిల్వర్ మెడల్



నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 17న గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌టిపిఎస్ సీనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కల్లెడ ఆర్డీఎఫ్ విద్యార్థి సముద్రాల అఖిల్ మిక్సెడ్ రికర్వ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపాల్ అడేపు జనార్ధన్,కోచ్ ప్రభీర్ దాస్, ఏ ఓ యకంబ్రం, వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, రమేష్,మూర్తి, బిక్షపతి, మహేందర్, సునీత, శ్రీలత, సత్యనారాయణ తదితర అధ్యాపక బృందం శుక్రవారం అభినందించారు.

ఆటో ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-రాయపర్తి

ఆటోపల్టీ కొట్టి చెట్టుకు ఢీ కొట్టుకోవడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి ఎవరైతే స్థానిక ఎస్సై బండారి రాజు కథనం మేరకు పెర్కవేడు గ్రామానికి చెందిన చిప్ప కృష్ణ (42) కూలీ పని చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. గత గురువారం రాత్రి ఆటో డ్రైవర్ గారె సాయిలు కూలి పని నిమిత్తం కృష్ణను ఇంటి నుండి బయటకు తీసుకువెళ్లాడు. ఆటోలో అన్నారం వైపు వెళ్తున్న క్రమంలో రాత్రి సుమారు 11:45 గంటలకు గ్రామ శివారు రైస్‌మిల్లు సమీపంలో ఆటోబోల్తాపడి చెట్టుకు ఢీకొట్టుకోవడంతో చిప్ప కష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు అని వివరించారు.

ఇంట్లో నిద్రిస్తున్న నా కొడుకు తీసుకువెళ్లి ఆటోను అజాగ్రత్తగా అతివేగంగా నడపడంతో ఆటో ప్రమాదానికిగురై కృష్ణ మృతి చెందాడని దీనికి కారణం సాయిలు కనుక తనపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మృతుని తల్లి చిప్ప కనకమ్మ ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దేవాలయాలకు పూర్వ వైభవం : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.గతంలో ధూప దీప నైవేద్యాలకు కూడా నోచుకోని దేవాలయాల జీర్ణోద్ధరణ, పునరుద్ధరణ కూడా జరిగిందన్నారు. అధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా దేవాలయాలు తయారవుతున్నాయని తెలిపారు.తొర్రూరు మండలం సోమారం గ్రామంలో శివాలయ పునఃనిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. సోమారం గ్రామంలో శివాలయ అభివృద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, సర్పంచ్ సంపత్ పిఏసిఎస్ చైర్మన్ కాకిరాలా హరిప్రసాదరావు అధికారులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి : ఏఐకేఎంఎస్ డిమాండ్

నవతెలంగాణ-బయ్యారం

అకాల వర్షం కారణంగా మొక్కజొన్న, మిర్చి తదితర పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్న పరిస్థితిలో రెండవ పంటైన కొంత ఉపశమను కలుగుతుందని ఆశపడ్డ రైతులకు అకాల వర్షం వలన వేసిన పంటలు వర్షానికి, ఈదురు గాలులకు పంట నేలరాలి తడిసి నష్టం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టెడు బాధలతో ఉన్న రైతాంగానికి రెండో పంట కూడా నష్టపోవడం వలన మనోవేదనకు గురై దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తుందని, నష్టపోయిన పంటలను సర్వే నిర్వహించి రైతాంగానికి పంటల బీమా పథకాన్ని అమలు చేస్తూ నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

పశుమిత్రలకు కనీస వేతనాలు ఇవ్వాలి

డీఆర్డీఏ పీడీకి వినతిపత్రం



నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు వైద్య సేవలు అందిస్తున్న పశుమిత్రలకు కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, పశుమిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కొత్త రజినీ డిమాండ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పశుమిత్ర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిఆర్డిఏ పిడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనం ఇవ్వకుండా పశుమిత్రలతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించడం శ్రమదోపిడికి పాల్పడటమేనన్నారు. పశుమిత్రల శ్రమను గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్లౌజులు, మాస్కులు, మెడికల్ కిట్‌లు ఇవ్వాలని, ఏఐ ట్రైనింగ్ ఇవ్వని వారికి ట్రైనింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ నెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.పశుమిత్రలు ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్త శారద, నాయకురాళ్ళు ఝాన్సీ, శోభ, జ్యోతి, అనూష, నాగమణి, ప్రమీల, యలేంద్ర, అరుణ, అనూష, కవిత, వసంత, పుష్పాంజలి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆరెస్పీ అక్రమ అరెస్టును ఖండించండి

ఐనాల పరశురాములు



నవతెలంగాణ-మరిపెడ

టీఎస్‌పీఎస్సీ ద్వారా నిర్వహించిన పరీక్షలను రద్దుచేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో శాంతియుతంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని, రాష్ట్ర నాయకత్వాన్ని అక్రమ అరెస్టలను ఖండించారు. ఈమేరకు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో బిఎస్పీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ టిపిఎస్సి చైర్మన్‌గా ఉన్నప్పుడు ఏఒక్క చిన్న ఘటన జరగలేదని పారదర్శకంగా పరీక్షలు జరిగి నిరుద్యోగులు ఉద్యోగాలు పొందారన్నారు. నిర్లక్ష్యం వహించిన టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి తక్షణమే ఉద్యోగం నుండి తప్పుకోవాలని, అసమర్థత బిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే అన్ని పరీక్షలను రద్దుచేసి తిరిగి పారదర్శకంగా నిర్వహించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అభ్యర్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆరెస్పికి ఎలాంటి ఇబ్బంది కలిగిన రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ కోశాధికారి కొండ్రు పరశురాములు, మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి, మండల నాయకులు పొలేపాక ప్రవీణ్ కుమార్, భాషిపంగు వెంకన్న, గుగులోత్ భాసూనాయక్,బానోత్ కిషన్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-తొర్రూరు

ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళల నుండి ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కమిషనర్ మాట్లాడుతూ వ్యక్తిగత, స్వయం సహాయక, చిన్న తరహా, సామాజిక, మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకృతుల తయారీ, తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేయాలన్నారు. వీటి విభాగం కింద కృషి చేస్తున్న మహిళలు ఈ అవార్డులకు అర్హులు అని ఆసక్తి గల వారు ఈనెల 22 వ తేదీలోపు పురపాలక సంఘ కార్యాలయం నందు సమర్పించగలరని కోరారు. ఎంపికైన వారికి జూన్ 5వ తేదీన జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున అవార్డులు అందజేయబడతాయని తెలిపారు. ఇతర సమాచారం కొరకు తీగల కిరణ్ కుమార్ వార్డ్ ఆఫీసర్ సెల్ నెంబర్ 8186824749 సంప్రదించగలరని ఆయన కోరారు.

పోచమ్మ ఉత్సవాలకు వెంకటరెడ్డికి ఆహ్వానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ఎద్దుగూడెంలో జరగబోయే పోచమ్మ ఉత్సవాలకు తరలిరావాలని బీఆర్ఎస్ నాయకులు కొండి వెంకటరెడ్డికి ఆహ్వాన పత్రిక ఆ గ్రామస్తులు అందించారు. ఈ సందర్భంగా కొండి వెంకటరెడ్డి మాట్లాడుతూ పోచమ్మ పండగ కోసం తన వంతు విరాళం అందించి పండుగకు వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ ఎద్దు హరీష్, గిరబోయిన అంజయ్య,ఎద్దు రామలింగం, ఎద్దు సత్యనారాయణ,ప్రభాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందించిన ముక్కెర తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం కెసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గొల్లురి లక్ష్మీ - యాదయ్య కుమార్తె మౌనిక వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు సామాజిక సేవకర్త ముక్కెర తిరుపతి రెడ్డి పుస్తె మట్టెలు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముక్కెర తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొడువటూర్ ఎంపీటీసీ సభ్యులు నీల శైలజ - రమేష్, జిల్లా గౌడ సెల్ కన్వీనర్ పరందామ,కేసిరెడ్డిపల్లి బీజేపీ బూత్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, వికాస్, నర్సింహులు, రాజు, గాలి తిరుపతి,యాదగిరి పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.


పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ఆపదలో నేనున్నానంటూ భరోసానిస్తూ సహాయ, సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్న పెద్దమాదుర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. శుక్రవారం మండలంలోని ధర్మగడ్డ గ్రామ దోడ్ల బండ తండ నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య విమల లింగ దంపతుల కూతురు శ్రీకన్య (కీర్తి) వివాహానికి పుస్తె మట్టెలు ఆయన అందజేశారు.వివాహానికి చేయూతనందించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌కు వధూవు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బబ్బూరి నాగరాజు మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, నాయకపు శేఖర్,బబ్బూరి రవి, నాయకపు శ్రీనివాస్, పెద్దగోని వెంకటయ్య,బోనగిరి నాగేష్,గుగులోత్ ఆంజనేయులు,భూక్య యాదన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-బచ్చన్నపేట

నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆశీర్వదించారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన ప్రతాప్ రెడ్డి అత్యంత సన్నిహితుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ జిల్లెల్ల సిద్దారెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను కొమ్మూరి దంపతులు వారి కుటుంబ సభ్యులు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జాయ మల్లేష్, ఉడుత రవి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వందిచిన మంత్రి



నవతెలంగాణ-దేవరుప్పుల

కామారెడ్డిగూడెం గ్రామానికి బీఆర్ఎస్ చెందిన సీనియర్ నాయకుడు మాజీ వార్డు మెంబర్ మరాటీ నర్సమ్మ కొండయ్య కూతురు శిరీష శేఖర్ వివాహం శుక్రవారం అక్షర గార్డెన్స్‌లో జరుగగా హాజరై నూతనవధూవరులను పంచాయతీరాజ్ శాఖ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పళ్ళ సుందర్ రామిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షులు బస్వ మల్లేష్, మోలుగురి రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, కామారెడ్డి గూడెం ఉపసర్పంచ్ మరాటి కృష్ణ, కామారెడ్డి గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరియాదవ్, ఉపాధ్యక్షుడు తాటిపల్లి మహేష్, నాయకులు చింత సోమయ్య, దుద్దుల సత్తయ్య, కూతాటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం రద్దు కోసం బీజేపీ కుట్ర

దొంగ ఆదానికి మోడీ రక్షణ - బీజేపీ దేశానికి ప్రమాదకారి

తెలంగాణ అడ్డా కమ్యూనిస్టుల గడ్డ - బీజేపీని ఒంటరి చేయడమే లక్ష్యం

జన చైతన్య యాత్ర బహిరంగ సభలో నేతల పిలుపు





నవతెలంగాణ-మహబూబాబాద్

దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ రక్షణగా ఉండే పవిత్ర గ్రంథంగా భావించే రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు మతోన్మాద ఫాసిస్ట్ కార్పొరేట్ విధానాలతో 2024లో అధికారంలోకి రావడం కోసం బీజేపీ చేస్తున్న కుట్రలను ఎండగట్టి ప్రజలను చైతన్యం చేయటం లక్ష్యంగా బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకం చేయడమే ధ్యేయంగా ప్రజలలో చైతన్యం రగిలించేందుకు సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రలు చేపట్టినట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు.శుక్రవారం వరంగల్‌లో సిపిఎం జన చైతన్య యాత్ర మానుకోట చేరుకుంది. మానుకోటలో తహసిల్దార్ కార్యాలయం సెంటర్లో సిపిఎం జిల్లా కార్యదర్శి సాధన శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సభలో తమ్మినేని వీరభద్రంతో పాటు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు,పాలడుగు భాస్కర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు 2024లో పార్లమెంటు ఎన్నికల్లో జరగను న్నాయన్నారు. తెలంగాణ అసెంబ్లీలో అధికారంలోకి రావడం కోసం కొత్త ఎత్తుగడతో బీజేపీ ముందుకు వస్తుందని ప్రజలు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఉన్న అన్ని పార్టీల కంటే బిజెపి అత్యంత ప్రమాదకర పార్టీ అని అన్నారు.బిజెపి వెనుక ఉన్న ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేయడమే బిజెపి లక్ష్యమన్నారు. ఆర్ఎస్ఎస్ అంటే రాజ్యాంగాన్ని రద్దుచేసి మనధర్మ శాస్త్రను అమలు చేయడమే దాని ఉద్దేశమని అన్నారు. రాజ్యాంగం అంటే ఖురాన్, బైబిల్, భగవద్గీత కంటే పవిత్ర గ్రంథంగా ప్రజలు భావిస్తున్నారని ప్రజల హక్కుల పరిరక్షించబడే గ్రంథంగా విలసిల్లు తుందన్నారు. రాజ్యాంగం దేశ వినాశనానికి పాల్పడుతున్న బిజెపి కుట్టను ప్రజలు అర్థం చేసుకోవాలని బిజెపిని ఒంటరి చేయాలని ఓడించాలని పిలుపు నిచ్చారు. ప్రధానంగా భారతదేశానికి రాజ్యాంగం కల్పించిన లౌకిక ప్రజాస్వామ్య సామ్యవాద ఫెడరల్ విధానాలకు కాలరాయాలని చూస్తుందని అన్నారు. దేశంలో గత అనేక సంవత్సరాలుగా హిందూ ముస్లింలు క్రిస్టియన్లు బౌద్ధులు జైనులు పార్సీలు ఐక మత్యంగా జీవిస్తున్నారని వారి మధ్య మత తత్వ చిచ్చులు పెట్టి హిందుత్వం హిందుత్వం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే అధికారంలోకి రావాలని చూస్తుందని అన్నారు. రాజగోపాల్‌ను గెలిపిస్తే కేసీఆర్ ప్రభుత్వం కూలుస్తామని చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. ముగ్గురు నలుగురు ఎమ్మెల్యేలతో 199 మంది ఎమ్మెల్యేలు ఉన్న అసెంబ్లీని ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. దీని వెనక ఎమ్మెల్యేలను అడ్డదారులు కొనుగోలు చేయడం కోసం కుట్రలు పన్నాడని ఒక హెూం శాఖ మంత్రి అలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించాడు. గెలిచిన ఎమ్మెల్యేలను సంతలో గొర్రెలు లేక బర్రెలు లాగా కొనుగోలు చేసి అడ్డదారులు అధికారులకు వస్తున్నారని విమర్శించారు. బిజెపి విధానాలను, బిజెపి నేతలను విమర్శించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఈడి సిబిఐ బెదిరింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు.పార్లమెంటులో మోడీను విమర్శించే వద్దంటూ చట్టాలు చేస్తున్నారని,సామాజిక మాధ్యమాలు పత్రికలలో రాసిన వారిపై సంకెళ్లు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఈడి సిబిఐని కాపలా కుక్కలుగా పెట్టుకొని ప్రతి పక్ష పార్టీలు నేతలను బెదిరిస్తున్నారన్నారు. కెసిఆర్ బిజెపి వ్యతిరేక శక్తులను ఏకం చేస్తున్నందున కేసీఆర్ కూతురు కవితపై కేసులు బనాయించి ఈడి నోటీసులు ఇచ్చి అరెస్టు చేస్తారంటూ పుకార్లు పుట్టిస్తున్నారని విమర్శించారు. తాను తప్పు చేస్తే జైలుకు వెళ్లడానికి సిద్ధమని కవిత ప్రకటించినప్పటికీ ఒక మహిళను చూడకుండా అడ్డదారులలో వేధిస్తున్నారని విమర్శించారు. దేశంలో అడ్డదారిలో 19 లక్షల కోట్ల సంబంధించిన ఆదాని సంగతి ఏమిటని ప్రశ్నించారు. అదాని అక్రమ ఆదాయ వనరులను ఈడనుబర్గు నివేదిక స్పష్టం చేసినప్పటికీ ఆయనపై ఎందుకు చర్య తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఆదోని అక్రమ మార్గాలలో వజ్రాల వ్యాపారం చేయకుండా చేసినట్లుగా కాగితాలపై చూపించి ప్రభుత్వం నుంచి ఒక్క ఏడాదిలో 687 కోట్ల రాయితీ ప్రభుత్వం నుంచి పొందాడని ఇలా అనేక మార్గాల్లో అక్రమ ఆదాయం పొందాడన్నారు. మోడీ హయాంలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైందని విమర్శించారు.అంతేకాక ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలుగుతుందన్నారు. రాష్ట్రాలు హక్కులను కూడా హరిచివేస్తున్నారని జీఎస్టీ పేరుతో రాష్ట్రాలకు ఉన్న అధికారంను లాక్కుంటున్నారని అన్నారు. తెలంగాణ పన్నులను కేంద్రం వసూలు చేసుకొని మనకు రావాల్సిన వాటని బిక్షంగా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల ఆధీనంలో ఉండే విద్యా వైద్యం ఉపాధి ఉద్యోగం వ్యవసాయ విద్యుత్ రంగాలను లాక్కుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వ్యవసాయ రంగంలో తెచ్చిన అక్రమమార్గంలో వచ్చిన మూడు చట్టాలను ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏడాది పాటు రద్దు చేసే అంతవరకు పోరాట నిర్వహించినట్లు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు మొత్తం ప్రజల నుంచి వసూలు చేయాలని చూస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నష్టం జరుగుతుందని అన్నారు. సామాజిక న్యాయానికి ఎసరు పెడుతున్నారని, మహిళలకు లక్షలు లేకుండా పోయిందని, రాజ్యాంగ న్యాయ సూత్రాలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. దేశంలో రాజ్యాంగం రద్దు చేసి మనుధర్మ శాస్త్ర అమలు చేసినట్లయితే దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం మహిళలకు విద్య ఉద్యోగం ఉపాధి రంగాలలో అవకాశాలు లేకుండా వంటింటికే పరిమిత అవుతారని, కుల మతాల మధ్య చిచ్చులు పెడతారని, చతుర్వర్ణ వ్యవస్థను తీసుకువస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ గడ్డ కమ్యూనిస్టుల అడ్డ అని, తెలంగాణలో బిజెపిని రాణిచ్చేది లేదని స్పష్టం చేశారు. నైజాం నవాబు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాలు చేసిన గడ్డ అని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు పేదలకు ఆత్మగౌరవంతో నిలిపారని అన్నారు.4000 మంది కమ్యూనిస్టు బలిదానాలు చేసి పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ బిజెపికి వ్యతిరేకంగా కేంద్రంలో ప్రతిపక్ష పార్టీలో కూడగట్టేందుకు కృషి చేయడం శుభపరిణామం అన్నారు. బిజెపి వ్యతిరేక శక్తులను ఐక్యం చేసి వచ్చే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో బిజెపిని ఒంటరి గుణగడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.

బీజేపీ వ్యతిరేకశక్తులు ఏకం కావాలి :

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ భవిష్యత్తులో రిజర్వేషన్లు తొలగించేందుకు కుట్రపన్నుతున్న బిజెపిని ఓడించేందుకు బిజెపి వ్యతిరేక శక్తులను ఏకం కావాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పిలుపు నిచ్చారు. మానుకోటలో నిర్వహించిన జనచైతన్య యాత్ర సభలో శంకర్ నాయక్ మాట్లాడారు. బిజెపి 8 ఏళ్ల కాలంలో కార్పొరేట్ విధానాలతో మతతత్వ రాజకీయాలతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. సిపిఎం చేపట్టిన జన చైతన్య యాత్ర తెలంగాణ మొత్తం తిరగాలని ప్రజలను చైతన్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కావాలని పోరాడిన కేసీఆర్ కూతురు కవితపై ఈడీలను బీడీలను ప్రయోగించి అవమానాల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల మేలుకోవాలని బిజెపికి వ్యతిరేకంగా తిరగబడాలని పిలుపు నిచ్చారు. బిజెపి అధికారంలో ఉన్న ఎనిమిదేళ్ల కాలంలో రైల్వేలు, ఎల్ఐసి, ఓడరేవులు, బ్యాంకులు, బొగ్గు గనులను ప్రైవేటుపరం చేసి భవిష్యత్తులో రిజర్వేషన్లు తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. 1000 నోట్ల రద్దు చేసి 2000 నోట్లు తెచ్చి బ్లాక్ మనీని పెంచి పోషించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యయుతంగా గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలను సంతలో పశువుల్లాగా కొనుగోలు చేసి అక్రమ మార్గంలో అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపి 9 రాష్ట్రాలలో గెలుపొందగా మరో తొమ్మిది రాష్ట్రాలలో అక్రమ మార్గంలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చారన్నారు. బిజెపికి వ్యతిరేకంగా తెలంగాణలో అన్ని పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజలకు 50 లక్షల ఆసరా పింఛన్లు ఇస్తున్నామని, రైతుబంధు రైతు బీమా, ఉచిత విద్యుత్తు ఇస్తున్న ఘనత కేసీఆర్ దే అన్నారు. మహాత్మా గాంధీ పేదలకు తిండి,బట్ట, గూడు కావాలని ఆనాడే కోరుకున్నారని అది కేసీఆర్ అమలు చేస్తున్నాడు అని అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తున్నామని, పోడు రైతులకు పట్టాలిస్తున్నామని అన్నారు. తెలంగాణ విభజన హామీలైన ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ, కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంలో బిజెపి వైఫల్యం చెందిందని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో పోడు రైతులందరికీ పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

మతోన్మాద ఫాసిస్ట్ బిజెపిని తరిమికొట్టండి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పిలుపు

కేంద్రంలో బిజెపి అవలంభిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలను ఎండగట్టాలని ఆ పార్టీ నేతలను ప్రశ్నించాలని ఓడించాలని తరిమికొట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపు నిచ్చారు.జనచైతన్యయాత్రలో నాగయ్య మాట్లాడారు. బిజెపి హయాంలో ప్రభుత్వ రంగం మొత్తం నాశనం అయిందన్నారు. బిజెపి హయాంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పరేటు పరం చేస్తున్నారని భవిష్యత్తులో రిజర్వేషన్లకు భంగం కలుగుతుందన్నారు. తెలంగాణ విభజన హామీలైన ఉక్కు పరిశ్రమ, కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీలను ఏర్పాటు చేయడంలో బిజెపి తీవ్రంగా విఫల మైందన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో భాగంగా బైలాడీలా జిల్లా నుంచి బొగ్గు తీసుకువచ్చి పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పారని వాస్తవానికి అక్కడి బొగ్గును ఆదానికి రాసి ఇచ్చేశారని విమర్శించారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో బిజెపికి చిత్తశుద్ధి లేదన్నారు. బిజెపి హయాంలో అన్ని వస్తువుల ధరలు పెరిగి పోయాయి అని అన్నారు. గ్యాస్ పెట్రోల్ నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. జిల్లాలో 5000 ఎకరాల ప్రభుత్వములు ఉన్నాయని అందులో సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో కేవలం 400 ఎకరాల్లో మాత్రమే గుడిసెలు వేశారని మిగిలిన 4600 ఎకరాల భూమి ఎక్కడ ఉందో కలెక్టర్ ఆర్డివో తహసిల్దార్ వెలికితీయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ గృహాలు ఇవ్వాలని ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజెపి ఆవాస్ యోజన కింద లక్ష ఇల్లు ఇచ్చామని చెబుతున్నారని ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదల గృహాలకు బిజెపి 10 లక్షలు బీఆర్ఎస్ ఐదు లక్షలు ఇస్తే 15 లక్షలతో పేదలకు ఇల్లు కట్టుకోవచ్చని అన్నారు. ప్రచారానికి వచ్చే బిజెపి నేతలను నిలదీయాలని ప్రశ్నించాలని నాగయ్య పిలుపు నిచ్చారు.

అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

బిజెపి హయాంలో తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని బిజెపి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పిలుపు నిచ్చారు. జన చైతన్య బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బిజెపి పాలలో రైతులకు కార్మికులకు కర్షకులకు మహిళలకు ఉద్యోగులకు అన్ని వర్గాల ప్రజలకు నష్టం వాటిల్లుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక అవకాశం ఇవ్వమని బండి సంజయ్ అంటున్నాడని ఇస్తేవారు ఏం చేస్తారని ప్రశ్నించారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే దళిత గిరిజన రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. బిజెపిని తెలంగాణలో ఒంటరి చేసేందుకు ఏప్రిల్‌లో సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగా ప్రజలు చైతన్యం కావాలని బిజెపి ప్రమాదాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. సిపిఎం జన చైతన్య యాత్ర ద్వారా బిజెపి ప్రమాదాన్ని ప్రజలకు వివరించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు.




మహబూబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా అత్యధికంగా గిరిజనులు 40% ఉన్న జిల్లా వెనుకబడిన జిల్లా ఉందని అదేవిధంగా ఉక్కు కర్మాగారం నిర్మించాలని బిజెపి ప్రభుత్వం బయ్యారం ఏర్పాటు చేస్తారని ఇప్పటివరకు రాయి కూడా కదిలించిన పరిస్థితి ఏర్పడిందని, మహబూబాద్ పట్టణంలో కమ్యూనిస్టుల ద్వారా మూడు నుంచి నాలుగు వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయడం జరిగిందని, భూ రక్షణ,భూ పోరాటం, భూప్రక్షాళన,పోడు పట్టాలు కోతుల బెడద, విద్యా-వైద్య, స్టేడియం, ఆడిటోరియం, సమస్యలు మహబూబాబాద్ జిల్లా ప్రజలకు సమస్యలుగా ఉన్నాయని వాటిని తీర్చాలని కోరారు.

జన చైతన్య యాత్రలో పాలడుగుల భాస్కర్ మాట్లాడుతూ కమ్యూనిస్టుగా మీ అందరికి తెలుసు దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అయినప్పటికీ నిరుద్యోగ సమస్య తీరుస్తానని సంవత్సరానికి రెండు కోట్ల కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రతీ సంవత్సరం ఉద్యోగాలన్నిటిని నిర్వీర్యం చేసి నిరుద్యోగాన్ని పెంచి వేసి దేశంలో పరిశ్రమలు మూసివేశారు. భారతదేశం మొత్తాన్ని నేను చాయ్ వాళ్ళని చెప్పి దేశంలో ఉన్నటువంటి సంపాద మొత్తాన్ని చాయ్ వాళ్ళు అమ్మినట్టు ప్రపంచ దేశాలకు అమ్మే పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడే అవకాశం ఉందని, బొగ్గు గనులు మొత్తాన్ని అదానికి కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో ప్రతిపక్షాలు పసిగట్టే ప్రయత్నం చేస్తుండగా నిలిపివేశారు. అధికారం రాకముందుకు బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేటలో కోచ్ ఇప్పటివరకు వాటిపై ఉసెత్తని కేంద్ర ప్రభుత్వం దేశ సంపద మొత్తాన్ని గౌతమ్ అదానికి కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, ఎన్ని సంస్థలని అడ్డదారిలో కొనుగోలు చేసిన అదానిని అదుపు చేసే ప్రయత్నం కేంద్రం ప్రోత్సహిస్తుంది తప్పా అదుపు చేసే ప్రయత్నం చేయట్లేదని వారు అన్నారు. కులం జాతి మతం పేరు మీద చిచ్చులు రెపి ముస్లిం క్రిస్టియన్లను దేశం నుంచి తరిమేలనే ప్రయత్నం చేస్తున్నదని బిజెపిని దూయ్యబట్టారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన ఎనిమిదేళ్ల కాలంలో దేశంలో సంక్షోభం పెరిగిందని అన్నారు.పేదలకు కూడు గూడు అందించడమే మార్క్సిస్ట్ సిద్ధాంతమని అన్నారు. బిజెపిని ఓడించడం కోసం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ప్రజలు అదే కోరుకున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఓడరేవులను రైల్వే, ఎల్ఐసి, బ్యాంకులను కార్పొరేట్ వ్యక్తులకు దారదత్తం చేయడం ద్వారా రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తుందని విమర్శించారు. వరంగల్ జిల్లాలో ఉన్న ఆజన్ జాహి మిల్లు, బిల్ట్ ఫ్యాక్టరీ మూతపడ్డాయని అన్నారు. దేశంలో బిజెపి ఆర్థిక విధానాలు మతోన్మాద విధానాల మూలంగా మత ఘర్షణలు జరిగి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యత కోసం ఏప్రిల్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి, సిపిఎం నాయకులు సిహెచ్ రంగన్న, పి రాజారావు, సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, శెట్టి వెంకన్న, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, సిపిఎం నాయకులు వంగూరి రాములు, అల్వాల వీరన్న, శ్రీనివాస్, ఆంగోత్ వెంకన్న, గాడిపెల్లి ప్రమీల, కందునూరి కవిత, బానోతు సీతారాం నాయక్, మార్తినేని పాపారావు, మండ రాజన్న, సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, కుంట ఉపేందర్, పొన్నం అశోక్, డి రామ్మూర్తి , గునిగంటి మోహన్ , బొల్లం అశోక్, హరినాయక్, మల్లేటి కోటయ్య, బీఆర్ఎస్ నాయకులు, పిఏసిఎస్ చైర్మన్ నాయిని రంజిత్, నాయకులు మారినేని రఘు, లూనావత్ అశోక్, తేల శ్రీనివాస్, జి రాజశేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు బయలుదేరిన నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

జిల్లా కేంద్రంలో జరిగే సీపీఎం జన చైతన్య యాత్రకు మండలం నుంచి నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశ, రాష్ట్ర ప్రజలను చైతన్యం చేయడం కోసం సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర శుక్రవారం ప్రారంభమైంది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వేలాది మందితో జరుగు బహిరంగ సభను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీపీఎం మండల కార్యదర్శి తిలక్ ఆధ్వర్యంలో...

నెల్లికుదురు : మండల కేంద్రం నుండి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్రకు 50 ద్విచక్ర వాహనాలు 10 ఆటోలలో కార్మికులను పార్టీ కార్యకర్తలను తరలించినట్లు సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు తెలిపారు. మండల కేంద్రంలో జన చైతన్య యాత్ర వస్తున్న క్రమంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి వారితోపాటు శుక్రవారం మహబూబాద్ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షిద్దాం దేశాన్ని పరిరక్షిద్దాం అనే నినాదంతో ప్రజల్లోకి తీసుకెళ్లి ఆగాన కల్పించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం లౌకికతత్వం ఫెడరలిజం సామాజిక న్యాయ పరిరక్షణకై లక్ష్యసాధన ముందుకెళ్లాలని, బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ మండల కార్యదర్శి పెరుమాళ్ళ బాబుగౌడ్, తోట యాకయ్య, పెరుమాళ్ళ పుల్లయ్య, వంద మంది కార్యకర్తలు బయలుదేరారు

యాత్రకు భారీగా తరలిన సీపీఎం శ్రేణులు

గార్ల : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకు వెళుతూ ప్రజలను చైతన్యవంతం చేయడానికి సీపీఎం అధ్వర్యంలో జనచైతన్య యాత్ర చేపట్టిందని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో జన చైతన్య యాత్ర బహిరంగ సభకు శుక్రవారం మండల శ్రేణులు పలు వాహనాలలో ఎర్రచొక్కాలు, ఎర్రచీరలు ధరించి ప్రదర్శనగా వెళ్లారు. మండలంలోని గోపాలపురం, పినిరెడ్డిగూడెం, ముత్తితండా, నగరం, సీతంపేట, బుద్దారం, గార్ల, ముల్కనూరు గ్రామాల నుండి వాహనాల ర్యాలీని శ్రీనివాస్ జెండాను ఊపి ప్రారంభించారు. మానుకోట తరలిన వారిలో సీపీఎం జిల్లా,మండల కమిటీ సభ్యులు కందునూరి కవితా, భూక్య హరి, వి.వెంకటేశ్వర్లు, ఎ.సత్యవతి, కె.ఈశ్వర్ లింగం, జి.రాజారావు, బి.లోకేశ్వరావు, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్, బి.ఉపేందర్ రెడ్డి, కె.ఈశ్వర్ లింగం, ఎల్లయ్య నాగమణి,శ్రీను,కార్యకర్తలు ఉన్నారు.

వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-గార్ల

పంటల కోత అనంతరం పంట ఉత్పత్తులు దెబ్బతినకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ డివిజన్ ఎడిఎ లక్ష్మి నారాయణ అన్నారు. గత రెండు రోజుల పాటు మండలంలో కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న పోగాకు, మొక్కజొన్న పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి కె.రామారావుతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షాల కారణంగా పంటలు దెబ్బతినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను ప్రాథమికంగా పరిశీలిస్తున్నామని పరిశీలిన అనంతరం నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామని చెప్పారు. పంటలను పరిశీలించిన వారిలో ఎఇవో రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



డ్రా ద్వారా డబుల్ బెడ్ రూంల అందజేత

నవతెలంగాణ-దేవరుప్పుల

అప్పిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన 30 డబుల్ బెడ్ రూంలను గతంలో గ్రామసభ ద్వార ఎంపిక చేసిన విషయం తెలిసిందే. అందులో అభ్యంతరాలు రాగా మిగతా 28 ఇండ్లకు నెంబర్ వేసి డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ రవీందర్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి నెంబర్ గల ఇంటిలో వారే ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సినియర్ అసిస్టెంట్ రాజు,గ్రామ సర్పంచ్ పుల్లిగిళ్ళ సుధాకర్,ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జడ్పిటిసి పల్లా భార్గవి సుందర్ రామిరెడ్డి,వీఆర్ఎలు మోలుగురి శ్రీను, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ క్రీడలో కీర్తన ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని గూడూరుకు చెందిన చెరిపెల్లి కీర్తన అథ్లెటిక్స్ క్రీడల్లో బంగారు పతకాలను సాధిస్తూ, గూడూరు కీర్తిని జాతీయస్థాయిలో చాటి చెబుతుంది. గూడూరు గ్రామానికి చెందిన కీర్తన మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతూ అథ్లెటిక్స్ క్రీడల పై దృష్టి సారించిందని పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మి తెలిపారు. అథ్లెటిక్స్ క్రీడల్లో ప్రతిభ కనపరుస్తున్న కీర్తనను దిండిలో గల సాంఘిక సంక్షేమ గురుకుల అకాడమీలో శిక్షణ పొందుతుందని అన్నారు. ఇటీవలే కర్ణాటక రాష్ట్రం ఉడిపిలో జరిగిన జాతీయ స్థాయి యూత్ ఛాంపియన్ అథ్లెటిక్స్ క్రీడల్లో బాలికల విభాగంలో 2000 మీటర్ల ట్రిపుల్ చేజ్‌లో ఏడు నిమిషాల 22 సెకండ్లలో గమ్యాన్ని చేరి బంగారు పతకాన్ని సాధించిందని తెలిపారు. కీర్తన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పాలకుర్తి, దిండి అకాడమీతో పాటు మండలంలోని గూడూరు కీర్తిని జాతీయ స్థాయిలో నిలబెట్టిందన్నారు. కీర్తనను పాఠశాల పిడి సుశీలతో పాటు, కోచ్,ఉపాధ్యాయులు అభినందించారు.

పార్టీ అభివృద్ధికి కార్యకర్త కృషి చేయాలి : ఎమ్మెల్యే శంకర్ నాయక్


నవతెలంగాణ-నెల్లికుదురు

బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ప్రతీ గ్రామంలోని కార్యకర్త కృషి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని ఎర్రబెల్లి గూడెం ఎంపీటీసీ బత్తిని అనిల్ గౌడ్ తల్లి బత్తిని రామ తార ప్రథమ సంవత్సరీకం సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి శుక్రవారం నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న కార్యకర్తను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ భూక్య బాలాజీ నాయక్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిక్కు నాయక్, మిత్తినేని సోమేశ్వరరావు, ఏఎంసీ తొర్రూర్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి, సర్పంచు బొమ్మెర అశోక్, కొమ్ము అనిల్ పాల్గొన్నారు.

అండగా నిలుద్దామని వెళ్లి ఇ-కామర్స్‌కు యువత బలి











నవతెలంగాణ-నర్సంపేట

చదివిన చదువుకు ఉద్యోగం దొరక్క..కన్న తల్లిదండ్రులకు భారంగా నిలువలేక..ఉద్యోగం కోసం పట్టభద్రులైన యువత పట్నం బాట పట్టారు.. 'ఇ-కామర్స్'లో చిక్కి బలి అయ్యారు.. కుటుంబానికి చేదోడుగా నిలుస్తారని ఆశతో సాగనంపిన కన్న తల్లిదండ్రుల ఆశలు అడి ఆశలయ్యాయి..చివరకు అగ్ని అనంత లోకాలకు తీసుకెళ్లింది..పాతికేళ్ల వయస్సులోనే అర్ధాంతరంగా కనుమరుగయ్యారు.. ఆ యువతీ, యువకుల కుటుంబాలలో చీకటిని మిగిల్చింది.. పుట్టెడు దుఖాన్ని నింపింది.. ఈనెల 16న సికింద్రబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లేక్స్‌లో జరిగిన అగ్ని ప్రమాద సంఘటన తెలియగానే ఆ తల్లింద్రులు గుండెలు పగిలేలా రోధించారు..ఆ పల్లెలను తీవ్ర విషాదంలోకి నెట్టేసింది.. ఈఅగ్ని ప్రమాదంలో నర్సంపేట డివిజన్‌కు చెందిన ఇద్దరు యువతులు, ఓ యువకుడు మృతి చెందడంపై పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఇ-కామర్స్ బలి తీసుకొంది..తల్లిదండ్రుల రోధన..

ఉద్యోగాలను ఆశ జూపగా యువతి, యవకులు ఇ-కామర్స్‌లో పెద్ద సంఖ్యలో చేరారు.ఇదే కోవలో నర్సంపేట డివిజన్‌కు చెందిన యువత చేరి లక్షలు కంపెనీకి దారపోశారు. ఉద్యోగాలు ఇవ్వలేమని మాట మార్చి చైన్ సిస్టమ్‌లో చేర్పిస్తే లాభాలు వస్తాయని ఆశ జూపారు. చేరిన వారు ఇంటికి రాలేక భవితవ్యం ఇందులోనే తేల్చుకుందామని కొన్నాళ్లగా అక్కడే ఉంటూ బ్రతుకులతో పోటీ పడే పడ్డారు..రేపటి కోసం ఎదురు చూశారు. ఇటీవల కంపెనీ ఎటూ తేల్చకపోవడంతో యువతీ, యువకులు నిలదీశారు. ఈ నెల 16న కంపెనీ ప్రతినిధులు మాట్లాడుదామంటూ గంటల తరబడి ఎదురు చూసేలా చేశారు. కంపెనీ ప్రతినిధులు, బాధిత యువతకు నడుమ తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిందని అక్కడ సురక్షితంగా బయట పడిన కొందరు చెప్పారని వీరి కుటుంబ సభ్యులు చెప్పారు.ఈ ప్రమాద సంఘటనకు ఒకరకంగా కంపెనీ ప్రతినిధులే బాధ్యులంటూ వారే బలి తీసుకొన్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శివ అనే బీటెక్ చదిన యువకుడు రెండేండ్ల క్రితం సికింద్రబాద్‌లోని ఇ-కామర్స్‌లో ఉద్యోగం కోసం చేరాడు.

స్వప్నలోక్ అగ్ని ప్రమాదంలో ఎనిమిది మంది బుగ్గి..

డివిజన్‌కు చెందిన ఇద్దరు యువతులు, ఒక యువకుడు

పాతికేళ్ల వయస్సులోనే..మృత్యు ఒడిలోకి..

శోక సముద్రంలో కుటుంబ సభ్యులు..

ఉద్యోగం కావలంటే రెండు లక్షలు చెల్లించాలని షరత్తు విధించడంతో తల్లిదండ్రులను బ్రతిమాలాడగా తెల్సిన వారి వద్ద అప్పు అడిగి కొడుకు రూ.1.50 లక్షలు ఇచ్చారు.యువకుడు శివ ఈ మేరకు కంపెనీలో చెల్లించి మిగతావి తదుపరి ఇస్తానని చెప్పి ఉద్యోగంలో చేరాడు. రెండేండ్లు గడిచింది నెలసరి వేతనం ఇవ్వకపోగా కంపెనీ చైన్ సిస్టమ్‌లా మరికొందరిని ఇదే విధంగా చేర్పిస్తేనే నీకుఉద్యోగం అంటూ చెప్పారు. ఇంకా ఆశతో శివ తనకు తెల్సిన స్నేహితులు, బంధువులను పలువురిని చేర్పించాడు. ఉద్యోగం రేపు మాపు అంటూ కంపెనీ దాటవేసింది. శివకు తల్లిదండ్రులు రాజు, రజిత ఓ చెల్లెలు ఉన్నారు. వీరికి ఊరిలో 20 గుంటల భూమి మాత్రమే ఉంది. తాపి మేస్త్రీగా రాజు కుటుంబాన్ని సాకుతున్నాడు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండి తనజీవితాన్ని మార్చుకుంటాడని గంపెడు ఆశతో తల్లిదండ్రులు ఎదురుచూడగా కొడుకు అర్ధాంతరంగాకానరాకుండా పోయాడంటూ రోధించడం పలువురిని చలింపజేసింది.

ఖానాపురం మండల కేంద్రానికి చెందిన భానోతు శ్రావణి బీటెక్ చదివు పూర్తి చేసి ఇ-కామర్స్‌లో చేరింది. ఈ యువతి కూడ ఇదే మాదిరిగా కంపెనీలో రూ.2లక్షలు చెల్లించి చేరింది. కొన్నాళ్లగా రూ.30వేలు వేతనం చెల్లించి నమ్మబలికి ఇటీవల నిలిపివేశారు. ఆర్నెళ్లగా ఇందులోని కాల్ సెంటర్‌లో పనిచేస్తుంది. ఇంకా టార్గెట్ రీచ్ కావాలని షరత్తు విధించారు. ఈ యువతికి తల్లిదండ్రులు భానోతు నర్సింహా, రాంబాయి, ఒక సోదరుడు, సోదరి ఉన్నారు.

దుగ్గొండి మండలం మగ్రిపల్లి గ్రామానికి చెందిన వంగ వెన్నెల ఎంబీఏ చదువుకొంది. ఇ-కామర్స్‌లో కొన్నాళ్లగా డబ్బులు చెల్లించి ఉద్యోగంలో చేరింది.కొన్ని రోజులుగా ప్రతి నెల డబ్బులు ఖాతాలో జమ కావడం లేదు. కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించినా ఫలితం లేకుండా పోయింది..పలు కారణాలు చెబుతూ దాడవేస్తున్నారు. ఈ యువతికి తల్లింద్రులు వంగ రవి ఉన్నారు.

ముగ్గురి కుటుంబాలకు ఎమ్మెల్యే రూ.50 వేల ఆర్థిక సహాయం..

స్వప్నలోక్ అగ్ని ప్రమాద సంఘటనలో మృతి చెందిన ఇద్దరు యువతిలు, యువకుడి కుటుంబాలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమాద సంఘటనపై తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో సెల్‌ఫోన్‌లో మాట్లాడి మృత దేహాలను రప్పించడంలో ఎమ్మెల్యే స్పందిం చారు. శుక్రవారం రాత్రి ఇంటికి చేరుకున్న యువతిలు, యువకుడి మృతదేహాలను సందర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ప్రపంచ గ్లకోమాపై అవగాహన సదస్సు

శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్ ర్యాలీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచ గ్లకోమా వారోత్సవాలను పురస్కరించుకుని వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్ గ్రూప్ ఈరోజు అంధత్వానికి కారణమయ్యే గ్లాకోమాపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించింది. ప్రతి సంవత్సరం మార్చిలో ప్రజలలో ఈ వ్యాధిపై అవగాహన కల్పించడానికి ప్రపంచ గ్లకోమా అవగాహన వారాన్ని పాటిస్తాము. మా ఆసుపత్రిని సందర్శించే ప్రతి వందమంది రోగుల్లో కనీసం పదిమంది ప్రత్యక్షంగా లేదా పరోక్షం గా ప్రభావితమవుతారు. చాలా సంవత్సరాల ఏళ్లు పైబడిన వారు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి. మేము గ్లకోమా వారంలో ప్రతి సంవత్సరం ఉచిత గ్లాకోమా కంటి శిబిరాలను నిర్వహిస్తాము, దీనిని ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చిలో జరుపుకుంటారు. గ్లాకోమా అనేది ఒక సంక్లిష్ట వ్యాధి, దీనిలో ఆప్టిక్ నరాల దెబ్బతినడం వల్ల ప్రగతిశీల, కోలుకోలేని దృష్టి నష్టం జరుగుతుంది. ఎలాంటి లక్షణాలు కనిపించనందున దీనిని సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, గ్లాకోమా అంధత్వానికి రెండవ ప్రధాన కారణం,పెద్దలను ప్రభావితం చేసే ప్రధాన సమస్యలలో ఒకటి. ఈ ర్యాలీని శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్ డైరెక్టర్, మేనేజింగ్ పార్టనర్ డాక్టర్ సి.శరత్ బాబు ఆవిష్కరించారు. శరత్ మాక్సివిజన్ వైద్యులు, సిబ్బంది, రోగులు, పౌరులు వాకథాన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్, మేనేజింగ్ పార్టనర్ డాక్టర్ సి.శరత్ బాబు మాట్లాడుతూ అంధత్వానికి, దష్టిలోపానికి కారణమయ్యే గ్లకోమాపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రపంచ గ్లకోమా వారోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం మార్చిలో పాటిస్తున్నామన్నారు. డాక్టర్ సి శరత్ బాబు, డైరెక్టర్, మేనేజింగ్ పార్టనర్, వరంగల్ నగరంలో ఎన్ఏబిహెచ్ సర్టిఫైడ్, క్యూసిఐ ఆమోదిత కంటి ఆసుపత్రి అయిన శరత్ లేజర్ కంటి ఆసుపత్రిని స్థాపించిన వ్యక్తి అన్నారు. ఈ ర్యాలీలో కార్యక్రమంలో శరత్ ఐవిజన్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్స్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరంగల్ కలెక్టర్ ను కలిసిన ట్రెంగా అసోసియేషన్

నవతెలంగాణ-సుబేదారి



వరంగల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.ప్రావీణ్య ను తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్-గెజిటెడ్ అసోసియే షన్ ట్రెంగా సంఘం మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చి హదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండమల్ల రవి ,ఉపాధ్యక్షుడు బస్సా సుధాకర్, జూనియర్ సహాయకులు లక్ష్మినారాయణ, సీనియర్ సహాయకులు కార్యవర్గ సభ్యులు బాలాజీ నాయక్, షానవాజ్ ఓస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు భూక్యా నరసింహ నాయక్, ప్రధాన కార్యదర్శి పొట్లపల్లి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

11కేవీ వైర్ తెగి రెండు పాడి గేదెలు మృతి

నవతెలంగాణ-సంగెం



గీసుకొండ మండలంలోని విశ్వనాధపురం గ్రామంలో 11కెవి వైర్ తెగిపడి కరెంటు షాక్ తో రెండు పెద్ద పాడి గేదెలు మతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే విశ్వనాధపురం గ్రామానికి చెందిన కల్లూరి శ్రీనివాస్ అనే రైతు తన పాలిచ్చే రెండు పెద్ద పాడి గేదెలను తనఇంటి ముందు కట్టేసుకున్నాడు. గురువారం రాత్రి వచ్చిన గాలివానకు తన ఇంటి పైన ఉన్న 11కెవి వైరు గేదెలపై తెగిపడి పాలిచ్చే రెండు గేదెలు అక్కడికక్కడే మతి చెందాయి. ఈ సంఘటనతో తనకు జీవనాధారమైన గేదెలు మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు.

రూ.4 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి : భీమగాని సౌజన్య, ఎంపీపీ

పేద రైతు తన జీవనోపాధికోసం పెంచుకుంటున్న గేదెలు మృతి చెందడం విచారకరమని వెంటనే ఆ కుటుంబానికి రూ.4 లక్షలు నష్టపరిహా రంగా ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణ సాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలి.

మొన్నటి దాడి నా ఒక్కడిపై జరిగినది కాదు

రాజకీయాల్లోకి రావాలనుకునే ప్రతి యువకుడిపై జరిగిన దాడి

యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఫిబ్రవరి 20న ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ప్రేరణతో వారి అనుచరులు నామీద అత్యంత దారుణంగా దాడి చేశారు. నన్ను చంపాలని పథకం ప్రకారం స్కెచ్ గీశారు మీ అత్యంత దుర్మార్గమైన హత్యాకాండ చర్యను చూసి యావత్ నగరం ఆశ్చర్యపోయిందని యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ అన్నారు. శుక్రవారం హన్మకొండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూచదువుకున్న యువకులు రాజకీయాల్లోకి వస్తే సమాజానికి మేలు జరుగుతుందన్న సిద్ధాంతాన్ని నమ్మి ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నాను. సిటిజన్ జర్నలిస్టులాగా సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో, ప్రజా సమస్యలపై స్పందించి వాటిని తీర్చాల్సిన శాసనసభ్యుడు ప్రశ్నించే నాపై పగబట్టి అంతం చేయాలని చూశాడు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రశ్నిస్తూ అందరికీ తెలియజేస్తూ పోరాడుతున్న విషయం మీ అందరికీ తెలుసు. కొత్త బస్టాండ్ గురించి, కూడా కాంప్లెక్స్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కాజీపేటలో డిగ్రీ కాలేజీ కావాలని అడగడమే మేము చేసిన తప్పా?.చరిత్రను గమనిస్తే బీసీ నాయకులైన పుప్పాల ప్రభాకర్, కోరబోయిన సాంబయ్య సహా ఇతర బీసీ నాయకులను అణిచివేయడానికి ఎమ్మెల్యే ప్రయత్నించిన విషయం అందరికీ విదితమే. భౌతిక దాడులకు పాల్పడుతూ బెదిరింపులకు గురిచేయడం అప్రజాస్వామికమన్నారు. నియోజకవర్గం లోని ప్రతి పోలింగ్ బూత్ లో కాంగ్రెస్ కార్యకర్తలను తయారు చేస్తాం. ఎమ్మెల్యే ఆగడాలు, అవినీతి అక్రమాలు, భూకబ్జాలు, దందాలపై ప్రతి ఇంటికి చేరవేసి వివరిస్తాం.ఓరుగల్లు నగరం రాజకీయ చైతన్యం ఉన్న ప్రాంతం. ఈ నగరాన్ని అవినీతిపరుల భారీ నుండి కాపాడుకుంటాం. పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి గారి ఆదేశానుసారం పాదయాత్ర సందర్భంగా ఎమ్మెల్యే మీద దద్దమ్మ దాస్యం అని చార్జి సీట్ విడుదల చేశాం.

ఈ సమావేశంలో కార్పొరేటర్లు తోట వెంకన్న, పోతుల శ్రీమాన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అంకూస్, ఇప్ప శ్రీకాంత్,జిల్లా ఐటీ వింగ్ చైర్మన్ వింజమూరి లక్ష్మి ప్రసాద్,గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వప్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపా అద్యక్షుడు అలువాల కార్తిక్,మాడిశెట్టి సతీష కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక కుటుంబాలకు అండగా ఉంటా : పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట

కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయ గ్రేన్ మార్కెట్ యార్డులో కార్మికులకు మార్కెట్ కమిటీచే బట్టల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో లక్ష మెట్రిక్ టన్నుల సామార్థ్యం కలిగిన గోదాములను నిర్మించామని తద్వారా కార్మికులకు పని దినాలు మరింతగా మెరుగయ్యాయన్నారు. అసెంబ్లీలో కార్మికుల సంక్షేమ కోసం మాట్లాడి అనేక సమస్యలను పరిష్కారం అయ్యేలా కృషి చేశానని గుర్తు చేశారు. ప్రతి కార్మిక కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.నర్సంపేటలో కార్మికుల భవనం మంజూరు చేయించానని త్వరలో ఇట్టి నిర్మాణ పనులు ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రసాద్‌రావు, గ్రేడ్2 ఆఫీసర్ శివశంకర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంవకటనారాయణ గౌడ్, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, హమాలీ సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండెబోయిన కొమురయ్య, డివిజన్ అధ్యక్షులు బొల్లం ప్రసాద్, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, దాడువాయి యూనియన్ అధ్యక్షులు సంజీవ, రాష్ట్ర నాయులు పెరుమండ్ల రవి, అడ్తి అసోసియేషన్ అధ్యక్షులు గందె చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలల ప్రవేశాలకు గడువు పొడిగింపు

నవతెలంగాణ-పాలకుర్తి

2023-2024 విద్యా సంవత్సరానికిగాను గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు గడువును పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ అనుముల లక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ నాలుగవ తరగతి చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులకు ఐదవ తరగతిలో గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 20 వరకు ప్రవేశాలకు గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిందని తెలిపారు. నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని, చేసుకోవాలని సూచించారు.

జనగామ మార్కెట్ చైర్మన్ సిద్దిలింగంకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన బాల్దె సిద్దిలింగంను వారి నివాసంలో శుక్రవారం లింగాలగణపురం మండల కురుమ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో జీడికల్ దేవస్థానం చైర్మన్ మధు, కురుమ సంఘం మండల అధ్యక్షుడు చంద్రమౌళి, ఎంపిటిసి భిక్షపతి, మాదార్, సంపత్, ప్రభాకర్, యాదగిరి, శ్రీశైలం, విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రతీ గ్రామానికి అన్నీ మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని అమర్ సింగ్ తండా, జీకే తండా గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర్‌సింగ్‌తండా నుండి 20 కోట్లతో చీకటయ్యపాలెం నుంచి అమర్ సింగ్ తండా మీదుగా అరిపిరాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, అమర్ సింగ్ తండాలో 25 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, గ్రామాల్లో యువతులకు కుట్టు మిషన్ శిక్షణ, ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందే విధంగా కృషి చేస్తానని తండా ప్రజలకు హామీ ఇచ్చారు. అమర్ సింగ్ తండా, జీకే తండాలలో గ్రామ పంచాయతీ భవనాలకు, చౌకధరల డిపోలకు ప్రారంభోత్సవం చేసిన మంత్రి, ఆయా చోట్ల వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో గ్రామాల్లో ప్రజావసరాలు తీరుస్తూ, రోడ్లు, నీరు, విద్యుత్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, గ్రామాలను సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అలాగే జీకె తండాకు మరిన్ని రోడ్లు వేయనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. అలాగే గ్రామాల్లో యువతులకు కుట్టు మిషన్ల శిక్షణ ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రితోపాటు అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, జడ్పీ ఫ్లోర్ లీడర మంగళపెల్లి శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, సర్పంచులు హప్పావత్ సురేష్, బానోత్ అచ్చమ్మ సోమ్లా నాయక్, ఆర్డీవో రమేశ్, తాసిల్దార్ నాగేంద్ర ప్రసాద్, ఎంపీడీఓ కుమార్, వివిధ శాఖల అధికారులకు, పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రముఖులు పాల్గొన్నారు.

వెలగని వీధి దీపాలు...అంధకారంలో మండల కేంద్రం

వారం రోజులైన పట్టించుకోని పాలకవర్గం

నవతెలంగాణ-గార్ల




గత వారం రోజులు పాటు మండల కేంద్రంలోని అంజనేయ స్వామి ఆలయం బజారులో వీధి దీపాలు వెలగక పోవడంతో ఈ ప్రాంత ప్రజలు అంధకారంలోనే ఉంటున్నారు. నిరంతరం వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి మేజర్ గ్రామ పంచాయతీకి నెలనెల ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న పాలక వర్గం, పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.గత వారం రోజులు పాటు వీధి దీపాలు వెలగక పోవడంతో మండల కేంద్రంలో ఉన్న అంజనేయ స్వామి ఆలయం బజార్ ప్రాంతం మారుమూల ఎజన్సీ గ్రామాన్ని తలపిస్తుంది. సాధారణంగా మారుమూల ప్రాంతాలలో అక్కడ అక్కడ వీధి లైట్లు వెలగని పరిస్థితులు కనబడేవి కానీ ఇప్పుడు మేజర్ గ్రామ పంచాయతీ అందులోను మండల కేంద్రంలో వీధి లైట్లు వారం రోజుల పాటు వెలగని పరిస్థితులు ఉన్న పట్టించుకునే నాథుడే కరుయ్యారని ఈ వార్డు ప్రజలు అరోపిస్తున్నారు.అసలే వీధి కుక్కల సైర్య విహరంతో బిక్కు బిక్కు మంటూ భయాందోళనతో జీవిస్తున్న ప్రజలకు వీధి దీపాలు వెలిగక అంధకారంలో ఉండటంతో మరింత భయాందోళనలకు గురవుతున్నారు.వీధి దీపాల ఏర్పాట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పాలక వర్గం పంచాయతీకి వస్తున్న నిధులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు, పాలకవర్గం తక్షణమే స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి ని వివరణ అడగగా విధీ దీపాలు వెలగటం లేదని తమ దృష్టికి ఎవరు తీసుక రాలేదని వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

సమాజ మార్పుకై యవత సిద్ధం కావాలి

ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సమాజ మార్పుకై యవత సిద్ధం కావాలని ఎమ్మెల్యే రాజయ్య యువతకు సూచించారు. నెహ్రూ యువ కేంద్ర సౌజన్యంతో శుక్రవారం డివిజన్ కేంద్రంలో విద్యాజ్యోతి కళాశాలలో యువజన నాయకులు మారేపల్లి ప్రసాద్ అధ్యక్షతన ప్రతినిధులు భైరపాక రవీందర్, కమలేష్, బాపునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ పార్లమెంటరీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత దేశా ఔన్నత్యానికి యువత ముఖ్యభూమిక పోషించాలని అన్నారు. దేశానికి గొప్ప సంపదంటే యువతేనని, జీవిత లక్ష్య సాధన, ప్రణాళిక, సక్రమ కార్యాచరణతో మేల్కోని ముందుకు సాగితే సాధించలేనిదంటూ ఏదీ ఉండదని అన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని అపరమేథావిగా డా. అంబే ద్కర్ ఎదిగి, ప్రాథమిక హక్కులను కాపాడారని అన్నారు. లీడ్ ఇండియా నినాదంతో అబ్దుల్ కలాం ప్రజా రాష్ట్రపతిగా ఎన్నికైనారని గుర్తు చేశారు. దేశ యువత ఈ ప్రపంచానికి ప్రసిద్ధియని కొనియాడారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను చూసి ప్రపంచంలో అనేక దేశాలు నేర్చుకుంటున్నవని గొప్పగా వివరించారు. 24దేశాల ఆమోదంతో ఇండియా "ఇంటర్ నేషనల్ ఈయర్ ఆఫ్ మిల్లెట్స్" గా పేరొందిందని అన్నారు. కాలానుగుణంగా నవీన పద్ధతులు, కోవిడ్ అనంతరం మానవ ఆరోగ్యం పైప్రభావం పడిందని, ప్రస్తుత కాలంలో సంతులిత పోషకాహారం తీసుకోవాల్సి అవసముందన్నారు. నమిలిగొండ వాసి యువజన విభాగం కన్వీనర్ అట్ల రాజును సన్మానించి,యువజన సంఘాలకు అనంతరం క్రీడా సామాగ్రి బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఫాథర్ థామస్ కిరణ్, సీఐ రాఘవేందర్, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసీలు గన్ను నర్సింహులు, వెంకటస్వామి,గుర్రం రాజు, నియోజక వర్గ కో-ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, డా. అంబటి కిషన్ రాజు, డైరెక్టర్ రంగు హరీష్, రవీందర్, కమలేష్, బాపు నాయక్, బొంకూరి మహేష్, జోగు వినయ్, మౌనిక, జ్యోతి రెడ్డి, హరిక్రిష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంనీ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం అన్నారు. శుక్రవారం మట్టేవాడ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 6రోజులు మట్టేవాడ ఉమ్మడి గ్రామపంచాయతీలో ఈ క్యాంపు ప్రజలకు అందుబాటులో ఉంటుందని, గ్రామ ప్రజలందరూ కంటి పరీక్ష చేసుకొని కండ్ల అద్దాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ, వైద్యులు శ్రీమన్నారాయణ హెచ్‌వి శ్రీలత, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, ఏఎన్ఎం కవిత, ఆశ వర్కర్లు, మట్టేవాడ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆలకుంట వెంకటేష్, సాగరు రావు, కత్తి వీరాస్వామి, బెజ్జ నరసయ్య, మక్క వెంకన్న, జాఫర్, పునెం సుధాకర, పోనక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు అప్రజాస్వామ్యకం : మహేందర్

నవతెలంగాణ-పాలకుర్తి

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌లు శుక్రవారం హైదరాబాదులో చేపట్టిన నిరసన దీక్షను రాష్ట్ర ప్రభుత్వం భగ్నం చేయించి అరెస్టు చేయించడం అప్రజాస్వామ్యమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే లీకేజీల ప్రభుత్వమైందని మండిపడ్డారు. పేపర్ లీకేజీ కావడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కమ్మగాని శ్రీకాంత్, నరేష్ పాల్గొన్నారు.

టెక్స్ టైల్ పార్క్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి




నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి ప్రభుత్వం మంజూరు చేసిన టెక్స్ పార్క్ నిర్మాణం కోసం అంబేద్కర్‌నగర్ ఎదురుగా ఉండే 50 ఎకరాల ప్రభుత్వ భూమి స్థలాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్స్టైల్‌పార్క్ నిర్మాణం కోసం ఈ స్థలం అనుకూలంగానే ఉందని రైతులకు ఎవరికి ఇబ్బంది పెట్టకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. రెవెన్యూ అధికారులుపూర్తిగా సర్వే చేసి మ్యాప్ రూపేనా అందజేయాలని కోరారు. ప్రభుత్వ భూమి పరిశీలన అనంతరం పనులు మొదలు పెట్టడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో ఈజిఎస్ డైరెక్టర్ యాకయ్య స్థానిక సర్పంచ్ మధుసూదన్ అడిషనల్ కలెక్టర్ ఆర్డీవో కృష్ణవేణి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి కుటుంబానికి ఆర్థిక సహాయం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలంలోని గిర్ని తండాలో శుక్రవారం ప్రీతి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం ప్రీతి కుటుంబానికి ఎల్లవేళలా వెన్నుదన్నుగా ఉంటుందని త్వరలోనే ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండలంలోని ఏడున్నదుల గ్రామానికి చెందిన మురారి శెట్టి నాగజ్యోతి వరంగల్‌లోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. రెండు రోజుల క్రితం కళాశాలలో ఆత్మహత్య చేసుకోగా ఆమె కుటుంబ సభ్యులను మంత్రి ఎర్రబెల్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రీతికి న్యాయం జరగాలి : కాంగ్రెస్

గతంలో దిశకు జరిగిన సంఘటన మాదిరిగానే డాక్టర్ ప్రీతి కుటుంబానికి జరగాలని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రీతి కుటుంబాన్ని పరామర్శించిన సందర్భంగా దిశకు జరిగిన న్యాయమే ప్రీతి కుటుంబానికి జరగాలని వినతిపత్రం అందజేశారు.ప్రీతి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జర్నీ తండా, మైదం చెరువు తండా అధ్యక్షులు సుధీర్ నాయక్ సిద్దులు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందర్, హేమాని, సురేష్, నిఖిల్, కృష్ణ, రాజు, రమేష్, గణేష్ పాల్గొన్నారు.

బలహీన వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్

నిరుద్యోగుల పొట్టగొడుతున్న రాష్ట్రప్రభుత్వం - ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-కొత్తగూడ



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద బడుగు, బలహీనవర్గాల ప్రజలకు మేలు జరిగిందని, ఎప్పటికీ బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు.శుక్రవారం హాథ్ సే హాథ్ జోడోయాత్రలో భాగంగా కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ముసలమ్మ ఆశీస్సులతో గుంజేడు గ్రామంలో ఎమ్మెల్యే సీతక్క ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాల చార్జ్ షీట్, రాహుల్‌గాంధీ సందేశాన్ని కరపత్రాల రూపంలో ఇంటింటికి చేరవేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని, దేశాన్ని ఏకం చెయ్యడమే రాహుల్ గాంధీ జోడో యాత్ర ముఖ్య ఉద్దేశమని అన్నారు.రాహుల్ గాంధీ స్ఫూర్తి తో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇంటింటికి కాంగ్రెస్ జెండా చేరాలని యాత్ర చేస్తున్నామన్నారు.రాజులు, రాజరికం మీద పోరాడిన స్పూర్తి సమ్మక్క సారలమ్మలు ఇచ్చారని, అదే స్పూర్తి తో గుంజేడు ముసలమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం మీద పోరాటం చేస్తామని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఓకే గూటి పక్షులని ఈ రెండు పార్టీలకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడుతున్నాయన్నారు.నోటిఫికెషన్స్ ఇచ్చి ఉద్యోగాలు అమ్ముకుంటు నిరుద్యోగుల పొట్టగొడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు.ఈ ఒక్కసారి కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని, కాంగ్రెస్ వస్తే అవినీతి రహిత పాలన అందించడమే కాక పాఖాల సరస్సు పై లిఫ్ట్ ఏర్పాటు చేసి ఏజెన్సీ రైతులు సాగు చేసే రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించే విదంగా కషి చేస్తమన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణ రెడ్డి, ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, జడ్పీటీసీ పులుసం పుష్పలత,వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య,కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, గంగారం ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, గంగారం జడ్పీటీసీ ఈసం రమ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ సుంకరబోయిన మొగిలి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ మధుసూదన్ రెడ్డి,రాజం సారంగం, ఉశ్లెంగుల రమేష్, ఎండీ సయ్యద్, ఎండీ అజ్మత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏల సమస్యల పరిష్కరించాలని మానవహారం

నవతెలంగాణ-మహబూబాబాద్



ఐకేపీ వివోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 3 రోజుల సమ్మెలో భాగంగా 2వరోజు వివేకనంద సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత కందుల శోభారాణి వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలిశాల సుధాకర్ మాట్లాడుతూ వీవోఏలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రేపు రానున్న భవిష్యత్తులో మా సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రభుత్వాన్ని గద్దెదించుతామని హెచ్చరించారు. వివోఏల ఆన్లైన్ పని రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ 18న విఓఏల సమస్యలతో పాటు మహిళా సంఘాల్లోని సభ్యుల సమస్యల మీద జిల్లా కేంద్రంలోని మార్కండేయ గుడి నుండి అందరూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేస్తామని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రామిక జిల్లా మహిళా కన్వీనర్ చింత మౌనిక, నీలం కృష్ణవేణి, శ్రీలత హనుమంతు, ఉమా, వినోద, వెంకన్న, పవన్ కుమార్, పురుషోత్తం, అశోక్, శ్రీలత, లలిత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-గార్ల

రెండు రోజులుగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లించాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్యా హరినాయక్ డిమాండ్ చేశారు. మండలంలో రెండు రోజుల పాటు కురిసిన ఆకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను శుక్రవారం టిజిఎస్ బృందం అధ్వర్యంలో మండలంలోని కోట్యానాయక్ తండా, పోచారం, పుల్లూరు, కిష్టాపురం, ముల్కనూరు తదితర గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఆకాల వర్షం కారణంగా మిర్చి, మొక్కజొన్నపత్తి పంటలు దెబ్బతిన్నాయని, చేతికి అందిన పంటలు వర్షంతో తడిసి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన మిర్చి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.పంటలను పరిశీలించిన వారిలో సంఘం నాయకులు లకావత్ శ్రీను,కృష్ణ, వీరమ్మ, రైతులు తదితరులు ఉన్నారు.

సురేష్‌నగర్ తండాలో విషాద ఛాయలు

నవతెలంగాణ-గూడూరు

తల్లిదండ్రులకు ఒక్క కూతురు ఉద్యోగం రీత్యా సికింద్రాబాద్‌లో ఉంటుంది. గురువారం రాత్రి 7 గంటల సమయంలో స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో ట్యూ నెట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో విధులలో ఉన్న జాటోత్ ప్రమీల అగ్ని ప్రమాదంలో మృతి చెందిందని సమాచారం తెలియడంతో గూడూరు మండలంలోని సురేష్ నగర్ తండాలో ప్రమీల స్వగ్రామంలో విషాదఛాయలు అమ్ములుకున్నాయి. గత రెండు సంవత్సరాలుగా కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఉన్న ప్రమీల ఒకసారిగా మృతి చెందిన వార్త శ్రీనగర్ తండావాసులను కదిలివేసింది. జాటోత్ బద్రి బిక్కు దంపతులకు ఒకానొక కూతురు ప్రమీల ఉద్యోగం కోసం హైదరాబాదుకు వెళ్లి అగ్నిప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదన అరణ్య రోదనగా మిగిలింది. ఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం నుండి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

ప్రేమించి.. ముఖం చాటేసిన ప్రియుడు

న్యాయం చేయాలని యువతి మౌన పోరాటం

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రేమ పేరుతో రెండేళ్లుగా యువతి వెంటపడ్డాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. తీరా సమయం రాగానే ఇంటి తాళం వేసి పరారయ్యాడు. మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలం, ఉప్పరగూడెంలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. యువతి తెలిపిన వివరాల ప్రకారం..ఉప్పెరగూడెం గ్రామానికి చెందిన బైన హరి శంకర్ (29), హనుమకొండ జిల్లా కేంద్రానికి చెందిన అనుశెట్టి సుప్రియ (23) ఇద్దరు రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. హనుమకొండలో వేరువేరుగా ఉంటూ, ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ, జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడి, అది కాస్తా ప్రేమగా మారింది. పెద్దవాళ్లను ఒప్పించి వివాహం చేసు కుందామని నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత పెళ్లి చేసుకోవాలని ఆయువతి కోరగా, మాయ మాటలు చెబుతూ తప్పించుకుంటున్నాడు. చేసేదేమీలేక ప్రియుడు ఇంటిముందు తన కుటుంబ సభ్యులతో కలిసి మౌన పోరాటానికి దిగింది. ఏఎస్ఐ కుమారస్వామి యువతి కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఆందోళన విరమింపజేశారు.

ఘనంగా మహిళా శిశు మాసోత్సవాలు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని కాచికల్ రామన్నగూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మానుకోట మహిళా శిశు మాశోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నట్లు సర్పంచ్ శ్రీనివాస్ పద్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు పండ్లు పిండి వంటలు అందజేసి పిల్లలకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించామని అన్నారు. అంగన్వాడి ద్వారా అందించే పౌష్టికాహారం గర్భిణీలకు పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరు దీని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వరూప రాణి తారా పద్మ అలివేలు సారమ్మ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

అందరం ఒకటై దేశాన్ని కాపాడుకుందాం

ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్/ చిన్నగూడూరు

అందరం ఒకటై శక్తిగా మారి దేశాన్ని కాపాడుకుందాం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రలో భాగంగా మహబూబాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 8 సంవత్సరంలోనే బీజేపీ ప్రభుత్వం దేశంలోని సంపాదను ఆదాని, అంబానీలకు దోచిపెడుతుందన్నారు. కులాల, మతాల పేరుతో చిచ్చులు పెడుతూ దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. రూ.1000 రూపాయల నోటు చిన్నదా రూ.2000 నోటు చిన్నదా రూ.2000 పేరుతో దేశంలోని ధనాన్ని దోచుకున్నారన్నారు అని అన్నారు. నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేదవాడు ఎకౌంటులో వేస్తామన్నారు వేయలేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తుంటే బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాలలో మోటార్లుకు మీటర్లు పెట్టి రైతన్నల నడ్డి విరుస్తుందన్నారు. కెసిఆర్ ను బెదిరించడానికే కవితపై ఈడి కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలో బంగారు తెలంగాణగా అభివృద్ధి చెందుతుందన్నారు. 50 లక్షల మందికి ఆసరా పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. 58 జీవో ద్వారా పేదల ఇండ్లకు పట్టాలు ఇస్తున్న ఘనత కేసీఆర్ దే అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చే విధంగా కేసీఆర్ చూస్తున్నారన్నారు. ఒకప్పుడు మానుకోట ఎట్లా ఉండే ఇప్పుడు జిల్లాగా మారి ఏ విధంగా అభివృద్ధి జరిగిందో చూడాలన్నారు. నిజకవర్గానికి మూడువేల డబల్ బెడ్ రూములు ఇచ్చారని. అర్హులైన ప్రతి పేద వాడికి ఇస్తామన్నారు. సిపిఐ(ఎం) జనచైతన్య యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించే విధంగా ప్రజల్లో చైతన్యం కల్పించే విధంగ చేస్తున్నందుకు పూర్తిగా మద్దతు తెలిపారు.

కేసీఆర్ పాలనలో నిరుద్యోగ యువతకు తీవ్ర నష్టం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కేసీఆర్ పాలనలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీతో నిరుద్యోగ యువతకు తీవ్ర నష్టం వాటిల్లిందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి వెంకటస్వామి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకే ఒక్క నోటిఫికేషన్ విడుదల చేసి పేపర్ లీకేజీ వ్యవహారం, చైర్మన్ పదవీ కాలంలో వచ్చినటువంటి ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ రద్దుపై, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న శాంతియుత ఆమరణ నిరసన దీక్షను భగ్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన 9ఏండ్ల పాలనలో ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయలేదని ఆరోపించారు. పేపర్ లీకేజీతో నిరుద్యోగులకు అన్యాయం తలెత్తినా అధికార మంత్రులు ఒక్కరైనా నోరుమెదపకుండా ఉండటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జీ సమ్మయ్య, ఉపాధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి జీడి యాకోబు, మండల నాయకులు ప్రవీణ్, దీపక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ స్టోర్‌ను సద్వినియోగం చేసుకోండి

తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి

నవతెలంగాణ-నెల్లికుదురు

నూతన ఇనుగుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసన ఈ విహారిత మెడికల్ జనరల్ స్టోర్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాదాద్రి కోరినట్లు తెలిపారు. శుక్రవారం ఇనుగుర్తి మండలంలో విహన్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దళితుల అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి దళిత బంధు అనే పేరుతో ఆర్థికంగా చేయూత అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ చెడుపాక శ్రీలత రఘు, ఆర్.ఎం.పి డాక్టర్ ఎండి షాబుద్దీన్, మార్త హరికృష్ణ, నకర కంటి శీను, మాంకాల గణేష్, చెడుపాక వెంకన్న, కాంత తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



మున్సిపల్ పరిధిలోని ప్రధాన రోడ్లపై, వివిధ వార్డుల్లో వర్షపు నీరు, మురుగునీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ శుక్రవారం సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఉదయం అకాల వర్షంతో తొర్రూరు ప్రధాన రోడ్లు జలమయమయ్యాయి. నీరు నిలవడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని సూచించారు. చెత్తను సైతం ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షం కారణంగా కాలనీలో నీరునిలుస్తుందని తెలిపారు. సమస్యలను అధిగమించేందుకు ప్రత్యేక బృందాలు, వాహనాలు, కార్మికులను ఏర్పాటు చేశామన్నారు. నీరు నిలవకుండా శాస్త్రీయ పద్ధతిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీరు నిలవకుండా సాధ్యమైన ప్రాంతాల్లో పైపులైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఖాళీ ప్లాట్‌లలో నీరు నిలవకుండా సంబంధిత ఓనర్లు నీటి తొలగింపు, చెత్త తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు.ఖాళీ ప్లాట్లలో నీరు నిలవడంతో దోమలు విజృంభిస్తున్నాయని, పందులు స్వైర విహారం చేస్తాయన్నారు. శుక్రవారం 13వ వార్డులో వర్షపు నీరు నిలిచినందున జేసీబీ సహాయంతో నాళాలోకి మళ్లించామన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, జవాన్ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు అపరసంజీవని సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



సీఎంఆర్ఎఫ్ పథకం ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అపర సంజీవనిలా నిలుస్తుందని తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ పరిధిలోని 7మండలాలకు చెందిన 51మంది లబ్ధిదారులకు రూ. 14లక్షల 37వేల విలువైన చెక్కులను మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన చికిత్స కోసం, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్‌ఓసి అందించి ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, నియోజక వర్గ అధికార ప్రతినిధి శ్రీరాములు, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసిలు నర్సింహులు, వెంకటస్వామి, రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, మోటం ప్రభాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, డైరెక్టర్లు రంగు హరీష్, మహిళా నాయకులు జ్యోతి రెడ్డి, పావని, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు ఇప్పించండి.. అభివృద్ధికి సహకరిస్తాం..

ఎమ్మెల్యే ముందు ఆవేదన

నవతెలంగాణ-గూడూరు



గ్రామాల్లో అభివృద్ధి చేయాలంటే పెండింగ్ బిల్లులను తక్షణమే ఇప్పించాలని అప్పులలో పేరుకు పోయామంటూ గూడూరు మండలానికి చెందిన పలువురు సర్పంచులు మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గూడూరు మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ నాయక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రియార్టీ ప్రకారం అధి కారుల సహకారంతో ముందుకు వెళ్లాలన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ఇచ్చిన స్పెషల్ గ్రాంట్‌ను అన్నిగ్రామాలలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో కొందరు సర్పంచులు లేచి గ్రామాలలో అభివృద్ధి కోసం అప్పులు తీసుకువచ్చి అభివృద్ధి చేశాం... గ్రామాలలో క్రిమిటోరియ, స్మశాన వాటికలు, సీసీ రోడ్లు అభివృద్ధి చేసి నేటికి సంవత్సరాలు గడుస్తున్న బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి బిల్లులు వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ పిఆర్‌కు సంబంధించిన శాఖలపైనే సమీక్ష జరిగింది. ఏ ఒక్క శాఖ మీద కూడా సమీక్ష జరగకపోవడంతో వచ్చిన ప్రజాప్రతినిధులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సమావేశంలో జెడ్పీ ఆప్షన్ మెంబర్ ఎండి కాసిం, తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

పేదోళ్లకు ఇల్లు ఇయ్యండి - 35వ రోజుకు చేరిన దీక్షలు

నవతెలంగాణ-జనగామ



అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఇందిరమ్మ మూడో విడత ఇండ్ల సాధన కమిటీ సభ్యులు కందుకూరి కస్తూరి డిమాండ్ చేశారు. పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ మూడో విడత ఇందిరమ్మ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాల వద్ద తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి వెంటనే అప్పగించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 35వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను కందుకూరి కస్తూరి ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇళ్లస్థలాల పట్టాలిచ్చి స్థలాలు చూపించడం ప్రభుత్వ మరిచిపోయిందన్నారు. అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం వీరందరికీ ఆరు నెలల్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని తొక్కారన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జిల్లా కలెక్టర్ శివలింగయ్య చొరవ తీసుకొని అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఇండ్ల సాధన కమిటీ సభ్యులు ఎర్ర రజిత, మనీ, బాలమని, సుజాత, బాబురావు, కమల, శాంతా, లక్ష్మి, మంజుల,రేణుక, లక్ష్మి, యాదమ్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఇందిర పరామర్శ


నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని శివునిపల్లి గ్రామంలో సీనియర్ జర్నలిస్టు చిలగాని విజయ్ భార్య శోభ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర, పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు విజయ్ మేరి, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, రఘునాథ్‌పల్లి మండల అధ్యక్షులు కోళ్లరవి, మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు సింగపూర్ వెంకన్న, గట్టు కోటేశ్వర్, రాజన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన గునిగంటి మల్లయ్య (70) గుండెపోటుతో మరణించగా శుక్రవారం వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూపాయలు 10 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఉప సర్పంచ్ మారపాక రాములు, నాయకులు సానాది రాజు, వార్డు సభ్యులు బోయిని ఎల్ల య్య, ఉమ్మగోని రమ, మారపాక రేణుక, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సానాది రాజు, గ్రామ పెద్దలు మేకల మల్లేశం, కొండ్రా వెంకటమల్లు, పాలకుర్తి నాగరాజు, బలిజ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు గడువు పొడిగింపు

నవతెలంగాణ-తొర్రూరు

గురుకుల విద్యాసంస్థల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణకు విధించిన గడువును మార్చి 20వ తేదీ వరకు పొడిగించబడినదని తొర్రూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జి జయశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించి ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

7 జయశంకర్-భూపాలపల్లి, ములుగు
శనివారం 18 మార్చి 2023



శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ –తాడ్వాయి

మండల కేంద్రానికి చెందిన భూపతి సాంబమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం మంగపేట మండలం కు చెందిన శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్, ట్రస్ట్ సభ్యులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, 2 వేల రూపాయల నగదు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ నిరు పేద కుటుంబాలకు శ్రీకృష్ణ సేవ ట్రస్ట్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎ మాజీ మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య, రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ట్రస్ట్ సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, బాడిశ నవీన్, ఆదినారాయణ, మునిగాల మహేష్, కొమరం నితిన్, బోడ ప్రవీణ్, జానపట్ల జయరాజు, వెంకటేష్, తాడ్వాయి ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విజయరామారావు సంతాప సభ

నవతెలంగాణ–ఏటూర్ నాగారం ఐటిడిఏ

మాజీ మంత్రి, సీబీఐ డైరెక్టర్, కాకులమర్రి విజయరామారావు ఈనెల 13వతేదీన బ్రెయిన్‌స్ట్రోక్‌తో హైదరాబాద్‌లో మృతిచెందారు. శుక్రవారం సంతాపసభ మృతుడి స్వగ్రామమైన ఏటూరునాగారంలో సంతాపసభ ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతోపాటు, ఆయా గ్రామాల నుంచి పెద్దలు, పార్టీలకు అతీతంగా నాయకులు, గ్రామ పెద్దలు హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోట నర్సింహులు, వార్డు సభ్యులు శ్రీనివాస్, సాగర్, సారయ్య, నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, బాస పుల్లయ్య, కూనూరు మహేష్, ఖాజాపాషా, తాడూరి రఘు, బట్టు రమేష్, వంగరి సుధాకర్, కుమారుడు శ్రీనివాస్‌రావు, ప్రసాదరావు, కుమార్తెలతోపాటు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, శ్రీనివాస్, ప్రదీప్‌రావు, భాస్కర్‌రావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలికి ఘన నివాళి

నవతెలంగాణ – ములుగు

శతాధిక వద్ధురాలి పార్థివ దేహానికి ములుగు, భుపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ శుక్రవారం నివాళ్ళు అర్పించారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన శతాధిక వద్ధురాలు ఒజ్జల మల్లక్క (106) ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా వెళ్ళి వద్ధురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు గ్రామస్థులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పొదెం పరామర్శ

నవతెలంగాణ –తాడ్వాయి



మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన భూపతి సాంబమూర్తి కుటుంబాన్ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదెం కష్ణ ప్రసాద్ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పొదెం కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘంలో పనిచేసుకుంటూ విద్యార్థుల్లోకానికే కాకుండా మారుమూల గ్రామాల పాఠశాల అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. బీఆర్ఎస్ గుర్తించి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా టికెట్ ఇస్తే పేద, అట్టడుగు వర్గాల ప్రజలకు, అన్ని సామాజిక వర్గాల సేవలో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య, ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ జగదీష్ పరామర్శ

నవతెలంగాణ – ములుగు

ములుగు పట్టణానికి చెందిన పోరిక భద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర అస్వస్థతకు గురై హన్మకొండ లోని అజార హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అజార హాస్పిటల్‌కి వెళ్లి ఆమెను పరామర్శించారు. కుమారులు మోతీ లాల్, సదర్ లాల్‌ను వివరాలు అడిగి డాక్టర్ తో మాట్లాడారు. చికిత్సకు ఎలాంటి సహాయ సహకారాలు అయిన అందించేందుకు సిద్ధం అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ –ములుగు

మండలంలోని పతిపల్లి, కాశిందేవి పేట సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33కెవీ విద్యుత్ లైన్, సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులు జరుగనున్న నేపథ్యంలో ఈ అంతరాయం ఏర్పడుతుందని, ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ఆ సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నర్సరీని అధికారుల సందర్శన

నవతెలంగాణ–మహాదేవపూర్

మండలంలోని చంద్రుపల్లి గ్రామ పంచాయితీలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద ఏర్పాటు చేసిన నర్సరిని శుక్రవారం మహదేవపూర్ మండల ప్రత్యేక అధికారి జెడ్పీ సీఈఓ ఎం రఘువరన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి కి ఫీల్డ్ అసిస్టెంట్ కు నర్సరీ మొక్కల



పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం చంద్రుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్‌ని తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్‌కు ప్రతిరోజు పిల్లల హాజరును రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. పిల్లలకు పౌష్టిక ఆహారం, మెను ప్రకారము రుచికరమైన ఆహారం అందజేయాలని సూచించారు. ఎంపీడీవో ఏ. రవీంద్రనాథ్ చందుపల్లి సర్పంచ్ జాడి సురేందర్, పంచాయతీ కార్యదర్శి మంజూర్ నవాజుద్దీన్ , తదితరులు ఉన్నారు.

దాడికి పాల్పడుతున్న సర్పంచ్ భర్త పై చర్య తీసుకోవాలి

ఉపసర్పంచ్ రాంబాబు

నవతెలంగాణ–చిట్యాల

మండలంలోని గుంటూరుపల్లి గ్రామ పంచాయతీలు జరిగిన అవినీతిపై ప్రశ్నించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే తనపై దాడి చేయడానికి గ్రామ సర్పంచి భర్త పాల్పడుతున్నాడని ఆ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ పాలెపు రాంబాబు అతనిపై చర్య తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో నిరసన దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ తమ గుంటూర్ పల్లి గ్రామ



చాయతీలో జరిగిన అవినితి గురించి విచారణ జరిపించాలని తాము జిల్లా అధికారి డీఆర్‌డీఓకి మండల అధికారికి పిర్యాదు చేశామన్నారు. గ్రామంలో జరిగే అభివృద్ధి పనుల్లో పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఈజీఎస్ పనుల్లో అక్రమాలు పాల్పడుతున్నాడని అన్నారు. సర్పంచి భర్త గ్రామ సభలాగా ఏర్పాటు చేసి తన బంధువులతో కలిసి తమపై దాడి చేయాలని పన్నాగంతో దూషిస్తున్నాడని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అవినీతి పాల్పడ్డ సర్పంచ్ భర్త పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ చేపట్టే అంతవరకు తన దీక్ష వదలని తెలిపారు. తమ గ్రామానికి న్యాయం జరిగేంత వరకు దీక్ష వదలనని పేర్కొన్నారు. చిట్యాల సెంటర్లో గ్రామానికి వెళ్లకుండా దీక్ష చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ దీక్షలో ప్రభాకర్ , రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

పత్రికలను బహిష్కరించడం హేయమైన చర్య

ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ–మల్హర్‌రావు

తెలంగాణలో అప్రకటిత నిర్బంధం అమలు అవుతుందని, వి6 ఛానల్, వెలుగు పత్రికలని బహిష్కరించడం హేయమైన చర్యని ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపుయాదవ్,ఓదేల రాజబాబు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 9న ప్రగతి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ బహిరంగానే వి6 ఛానల్, వెలుగు పత్రికను బ్యాన్ ఎప్పుడు చేయాలో మాకు తెలుసని వార్నింగ్ ఇచ్చిన విషయం అందరికీ తెలిసినదేనని,దానికి కొనసాగింపుగా ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు బహిష్కరించడం చాలా హేయమైన చర్యని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇదే సమావేశంలో బీబీసీ ని ఇండియా లో బిజెపి ప్రభుత్వం గొంతు నొక్కుతుందని చెప్పిన కేటీఆర్ మరి ఈ రెండు పత్రిక పైన ఛానల్ ల పైన నిషేధం విధించడానికి ఎలా సమర్థించుకుంటారని ప్రశ్నించారు. లిక్కర్ స్కాం జరగకుండానే నోటీసులు ఇచ్చారని వి6 ఛానల్ విలేకరి శివారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక ఇలాంటి పనులు పూనుకోవడం చాలా హేయమైన చర్యగా అభివర్ణించ వచ్చన్నారు. వి6 ఛానల్, వెలుగు పత్రికలను మీడియా ఎం ప్యానల్ లో పెట్టకుండా ప్రభుత్వం నుండి వస్తున్నా ప్రకటలను ఆపివేడం సరియైన పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే అధికారం ముఖ్యంగా జర్నలిస్టులకు ఉంటుందని అన్నారు. జర్నలిస్టులు ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధి లాంటి వాళ్ళు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే జర్నలిస్టుల పై అనేక దాడులు చేస్తూ కుట్ర కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారని, ఇలాంటి కక్ష సాధింపు చర్యలు తగవన్నారు.

టీఎస్‌పిఎస్‌సి కమిషన్‌ను రద్దు చేయాలి : ఎన్ఎస్‌యుఐ

నవతెలంగాణ- కాటారం

టిఎస్‌పిఎస్‌సి కమిషన్ ప్రభుత్వంతో కుమ్మక్కై, నిరుద్యోగ జీవితాలతో చెలగాటమాడుతుందని, వెంటనే టీఎస్‌పీఎస్సీ కమిషన్‌ను రద్దు చేయాల్సిందిగా ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు జి శివ సాయికృష్ణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేపర్ లీకేజ్ వ్యవహారంలో కూడా అధికార పార్టీ పెద్దల అస్త్రం ఉండే అవకాశం మెండుగా ఉందని అన్నారు. ఈ వ్యవహారంలో కేవలం ప్రవీణ్ తో జరిగింది కాదని అన్నారు. టీఎస్పీఎస్ ఉద్యోగి సిబ్బంది డబ్బులకు కక్కుర్తి పడి పేపర్ లీక్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యోగ సిబ్బంది పరీక్ష పేపర్ లీక్ చేయడం తర్వాత రద్దు చేయడం వరుస పరిణామాలతో నిరుద్యోగులంతా తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రశ్న ప్రభుత్వం లీక్ చేసిన వారి కఠినంగా శిక్షించాలని కరోరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మార్చి లోపు పంపిణీ చేయాలి

నవతెలంగాణ- ములుగు

ఇప్పటికే సమ్మతి పొందిన ఎస్సీ కార్పొరేషన్, ఐటిడిఏ రుణాలను మార్చి 31 లోపు పంపిణీ చేయాలని జిల్లా అదరణ కలెక్టర్ వైవి గణేష్ బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా బ్యాంకుల త్రైమాసిక డిఎల్ఆర్సి, డిసిసి సమావేశం శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఎల్డిఎం టి రాజ్ కుమార్, డిఆర్డిఏ పిడి నాగ పద్మజ, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఆర్బిఐ ఎల్డిఓ అనిల్ ఖల్ఫోరే, ఎస్‌బిఐఆర్డి డిడిఎం చైతన్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, ఎస్బిఐ ఆర్ఎం అలీముద్దీన్, డిసిసి బ్యాంకు డీజీఎం, ములుగు జిల్లాల నుండి బ్రాంచ్ మేనేజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ఇప్పటికే సమ్మతి పొంది పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్, ఐటీడీఏ రుణాలను తప్పనిసరిగా మార్చి 31 లోపు పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ వైవి గణేష్ ఆదేశించారు. 100 శాతం పిఎం ఈజీపి టార్గెట్ పూర్తి చేసినందుకు బ్యాంకర్లను ఎల్డిఎం రాజకుమార్ అభినందించారు.



అవగాహన పెంచుకోవాలి

మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి

నవతెలంగాణ–గోవిందరావుపేట

వరి ఇతర పంటలపై వేప నూనె వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే జితేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మవరం పంచాయతీ దుంపెల్లి గూడెం గ్రామంలో పలు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి ఆయన మాట్లాడారు. వరి పంటలో 3000 పిపిఎం నీమాయిల్ ఒక లీటర్ నీటికి 1.5 ఎంఎల్ చొప్పున వినియోగిస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. పురుగు మందులతో పాటు కూడా నీమ్ ఆయిల్‌ను వినియోగించుకోవచ్చన్నారు. పురుగు మందులతోపాటు ఎకరానికి పావు లీటరు 3000 పిపిఎం వేప నూనె వినియోగించడం వల్ల మొగి పురుగు నివారించొచ్చని అన్నారు. నెలలో ఒకసారి వేప నూనె వినియోగం తప్పనిసరి అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు మార్కండేయ, వ్యవసాయ విస్తరణ అధికారులు భూపాల్ రెడ్డి, మహి పవన్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యత లేని సమావేశాలు !

నవతెలంగాణ–గణపురం

బాధ్యత లేకుండా సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కరు ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు ఇబ్బందులు పడుతున్నారు. సమావేశాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు ఎలాంటి బాధ్యత లేకుండా గ్రూపులో మీటింగ్ ఉన్నట్లు ఆ మీటింగ్ ఎక్కడ ఉందో ఎవరికి చెప్పకపోవడం వల్ల మీటింగు వచ్చే అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. శుక్రవారం టిబి వ్యాధి పై అవగాహన కల్పిస్తున్నట్లు ఈ సమావేశానికి అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు హెల్త్ అసిస్టెంట్లు హాజరుకావాలని సంబంధిత డాక్టర్లు చెప్పారు. దీంతో వర్షం పడుతున్నప్పటికీ లెక్కచేయకుండా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మండల కేంద్రానికి చేరుకొని సమావేశం ఎక్కడ నిర్వహిస్తున్నారో తెలియక గ్రామపంచాయతీ కార్యాలయం పీహెచ్‌సి మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రదర్శనలు చేశారు. సమావేశం ఎక్కడ ఉందో ఎవరికి తెలియక ఎవరిని అడగాలో తెలియక అయోమయంలో పడ్డారు. చివరకు వారికి వారే ఈ సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ ఉన్న నవ తెలంగాణ తో మాట్లాడుతూ క్లారిటీ లేకుండా సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బంది పడుతున్నట్లు వారు తెలిపారు. వైద్య సిబ్బందికి కూడా సమావేశం ఎక్కడ ఉందో తెలియకపోవడం విడ్డూరంగా ఉంది.